



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు






: fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50





# All India Open Category Top 1000 Ranks

JEE ADVANCED 2025 CELEBRATIONS @ SUCCESS MEET



- AIR 116 — MANOHAR, HT.NO. 255010165
- AIR 118 — T A CHAKRAVARTHY, HT. NO. 255006185
- AIR 127 — RAJIV ADITHYA SAI G, HT. NO. 256158180
- AIR 131 — RUTHVIK MANI SAI, HT.NO. 256146447
- AIR 132 — POORNA SAI, HT. NO. 255012067
- AIR 133 — MADHU KIRAN, HT. NO. 256040256
- AIR 134 — AYUSH SINGHAL, HT.NO. 257027115
- AIR 136 — PRANAV TEJ, HT. NO. 256136165
- AIR 156 — NIKESH B, HT. NO. 251050161
- AIR 160 — AADITYA PATIL, HT.NO. 251110809
- AIR 163 — SUDARSHAN K R, HT. NO. 251050351
- AIR 165 — A AJAY TRIPATHI, HT. NO. 251110422
- AIR 183 — BHUPATHI NITHIN A, HT.NO. 256004172
- AIR 189 — SAI BHARGAV, HT.NO. 256155059
- AIR 191 — G SASANKA MOULI, HT. NO. 256145428
- AIR 193 — KRISHNA H, HT. NO. 256055245
- AIR 201 — K RAMGOPAL SRIKAR, HT.NO. 251044140
- AIR 203 — GOPALA KRISHNA, HT. NO. 256135208
- AIR 205 — DIVYANSH AGRAWAL, HT. NO. 251047151
- AIR 211 — JASWANTH REDDY, HT. NO. 256058057
- AIR 215 — RATAN S BHAGAVATI, HT. NO. 251051176
- AIR 218 — ANISHA DASH, HT. NO. 251044083
- AIR 219 — MOKSH CHINTAN B, HT. NO. 251023251
- AIR 230 — ADARSH KUMAR S, HT. NO. 256169372
- AIR 232 — NAGA DHARANEESH REDDY HT. NO.256165255
- AIR 238 — SIVA SAI HARSHA, HT. NO. 256139168
- AIR 247 — B V SIDDHARTHA, HT. NO. 256169222
- AIR 249 — DIVYANSH AGARWAL, HT. NO. 252068293
- AIR 255 — SAI SUMEDH M, HT. NO. 251052126
- AIR 266 — ANSHUL BANSAL, HT. NO. 257016495
- AIR 270 — PRATHAM ARORA, HT. NO. 257026299
- AIR 278 — SATHWIK, HT. NO. 255006335
- AIR 279 — A SUBRAMANYAM, HT. NO. 255013068
- AIR 280 — SNEHIL JHA, HT. NO. 257022011
- AIR 306 — YOGGEISH REDDI, HT. NO. 256137127
- AIR 308 — TEJA YESWANTH, HT. NO. 256060161
- AIR 309 — SASWAT SAIPRASAD K, HT. NO.251056044
- AIR 313 — KUSH AGGARWAL, HT. NO. 257021047
- AIR 315 — S MAHIDHAR REDDY, HT. NO. 256152067
- AIR 318 — PRANEETH REDDY, HT. NO. 256140105
- AIR 320 — G VENKATA TEJESH, HT. NO. 256150027
- AIR 322 — SUDARSHAN R P, HT. NO. 256100034
- AIR 324 — P RAVISANKAR, HT. NO. 251049210
- AIR 329 — TAMINZHINIAN S, HT. NO. 256099067
- AIR 330 — T SEWANG N, HT. NO. 251043088
- AIR 332 — POORVAJ, HT. NO. 256039078
- AIR 341 — SHRAYOM BANIK, HT. NO. 251111060
- AIR 345 — MANIDEEP D, HT. NO. 256051188
- AIR 357 — SAKET, HT. NO. 256169139
- AIR 367 — SAI MAHANTH P, HT. NO. 256145139
- AIR 369 — M PARTHASARATHY, HT. NO.251059031
- AIR 376 — PUSHTI MITTAL, HT. NO. 257022039
- AIR 384 — RITESH, HT. NO.256148344
- AIR 387 — GOUTHAM, HT. NO. 256167417
- AIR 389 — NISHKA KANSAL, HT. NO. 251046059
- AIR 399 — KOTHA SHISHIR, HT. NO. 256137076
- AIR 400 — SR KRISHNA, HT. NO. 256061301
- AIR 410 — PRANEEL RAPOLU, HT. NO. 256147143
- AIR 415 — ROCHAN REDDY, HT. NO.256145365
- AIR 419 — KARTHEEK, HT. NO. 255013003
- AIR 420 — SUHAS KASHYAP, HT. NO. 251115198
- AIR 422 — AARYAN, HT. NO. 256131146
- AIR 442 — VENKATA ARAVIND K, HT. NO. 255011114
- AIR 450 — PRITHISH JIGNESH P, HT. NO. 251110622
- AIR 464 — SHREYAS KRISHNAN, HT. NO. 251053141
- AIR 467 — ADWAIT SHIVA, HT. NO. 256166287
- AIR 470 — NAVINYA DEVANAND D, HT. NO. 251002020
- AIR 477 — ARCHISMAN NANDY, HT. NO. 255064553
- AIR 479 — RITHVIK, HT. NO. 256139128
- AIR 482 — PRATEET NARAYAN R, HT. NO. 257017152
- AIR 501 — PALEM KAVISH, HT. NO. 256165056
- AIR 504 — SHOUNAK DAS, HT. NO. 251050404
- AIR 509 — KAVIN PARTHIBAN, HT. NO.251050342
- AIR 513 — SAI RAGHAVA K, HT. NO. 256136101
- AIR 514 — SATHWIK, HT. NO. 256162304
- AIR 521 — SIDDHARTH D, HT. NO. 251060027
- AIR 535 — NITHIN REDDY, HT. NO. 256167428
- AIR 544 — AJAY REDDY, HT. NO. 256170418
- AIR 546 — ADITYA TAGGAR, HT. NO.257017069
- AIR 551 — DASARI MAHITH, HT. NO. 255005108
- AIR 557 — GOWTHAM VIJAY K, HT. NO. 255006261
- AIR 573 — ADITYA ANANT, HT. NO. 252018273
- AIR 575 — SAKETH VEMPATI, HT. NO. 251113160
- AIR 582 — JATHIN REDDY P, HT. NO. 251054061
- AIR 589 — KRISHIV MISHRA, HT. NO. 252010138
- AIR 598 — DURGA SUHAS, HT. NO. 256057230
- AIR 617 — ESWAR TANUJ, HT. NO. 255005261
- AIR 618 — SASHANK M, HT. NO. 256050149
- AIR 629 — HASINI, HT. NO. 256165511
- AIR 635 — SRI HARSHA V, HT. NO. 255013046
- AIR 638 — S SHASHIDHARA, HT. NO. 256168152
- AIR 644 — SAI KRISHNA, HT. NO. 256053013
- AIR 648 — H CHANDRA, HT. NO. 256051573
- AIR 660 — CHARAN TEJA, HT. NO. 256160240
- AIR 672 — T VENKATA VISHNU S, HT. NO. 255007486
- AIR 673 — ASISH REDDY, HT. NO. 256129042
- AIR 674 — PRADISH GANDHI S, HT. NO. 256096421
- AIR 683 — MANAN SHARMA, HT. NO. 252015106
- AIR 689 — NOEL DOMINIC B, HT. NO. 251042315
- AIR 694 — VIVAAN JAIN, HT. NO. 251050430
- AIR 698 — A V K ARUN BALAJI, HT. NO. 251047225
- AIR 700 — SAI SAHITHI, HT. NO. 256132131
- AIR 710 — ABHISHEK VEKARIYA, HT. NO. 251022240
- AIR 729 — SUMIT RAVINDRA G, HT. NO.251044297
- AIR 733 — BINDU MADHAVI, HT. NO. 256054172
- AIR 736 — MUMUKESH P P, HT. NO. 251014058
- AIR 737 — SAI RITHIK, HT. NO. 256130064
- AIR 741 — LAKSHYA, HT. NO. 255012068
- AIR 745 — HARSHITH KUMAR D, HT. NO. 256035018
- AIR 748 — SHIVAM GARG, HT.NO. 252013199
- AIR 756 — AKSHIT ARORA, HT. NO. 257026520
- AIR 763 — CHARAN TEJASWI N, HT. NO. 255007010
- AIR 771 — P CHARITHARTH, HT. NO. 256167086
- AIR 772 — PRATHAM ALPESH P, HT. NO. 251042477
- AIR 777 — YASHVARDHAN H P, HT. NO. 256095686
- AIR 779 — CIJANTA NAGI REDDY, HT. NO. 251110744
- AIR 781 — ACHINTYA PANDEY, HT. NO. 255004195
- AIR 785 — B. MEGHA SHYAM, HT. NO. 256125032
- AIR 786 — AKSHAT JAIN, HT.NO. 251042308
- AIR 788 — SRI KARTHIK, HT. NO. 256133102
- AIR 789 — MITHUL R, HT. NO. 256095485
- AIR 791 — ABHINAV KSHITIJ, HT. NO. 255055252
- AIR 794 — LAKSHMI NIVAS, HT. NO. 255003154
- AIR 805 — T V R LAKSHMI, HT. NO. 256168231
- AIR 807 — P PRASANTH KARTHIK, HT.NO. 255006480
- AIR 809 — S BADARINARAYAN, HT. NO. 251053091
- AIR 810 — SUHAS, HT. NO. 255004148
- AIR 816 — VAKHIN S, HT. NO. 251055102
- AIR 841 — TUSHAR DHINGRA, HT. NO. 257020482
- AIR 846 — MADHU SRUJAN S, HT. NO. 256154045
- AIR 850 — ABHINAV, HT. NO. 256150122
- AIR 856 — SHLOK PATEL, HT. NO. 251034013
- AIR 860 — NARAYANA ABHIRAM, HT. NO. 256157111
- AIR 861 — PRATYUSH P, HT. NO. 251111271
- AIR 866 — NAISHAA PRATUL G, HT. NO. 251110643
- AIR 888 — GHANAPURAM S, HT. NO. 256150178
- AIR 889 — JEEVAN KUMAR, HT. NO. 256032299
- AIR 906 — YASVITAW, HT. NO. 256051399
- AIR 910 — SHISHIR V SHETTY, HT. NO. 251048156
- AIR 928 — ADIT BANSAL, HT. NO.252006303
- AIR 948 — ANJANA A, HT. NO. 256058147
- AIR 949 — ANSH BANSAL, HT. NO. 252100247
- AIR 981 — SATHVIK N, HT. NO. 251045131
- AIR 984 — MAHESWARA, HT. NO. 256057356
- AIR 989 — NAVEEN SAI H, HT. NO. 256052096

...and many more

**JEE ADV. 2025 NARAYANA RANK ANALYSIS IN OPEN CATEGORY**

| | |
|---|---|
| < = 10 | 5 RANKS |
| < = 50 | 23 RANKS |
| < = 100 | 43 RANKS |
| < = 1000 | 200 RANKS |

**ADMISSIONS ARE IN PROGRESS FOR ALL COURSES 2025-26**

**IIT-JEE/NEET LONG TERM** — First Batch : 05-06-2025, Second Batch : 16-06-2025

**TOTAL RANKS IN ALL CAT. 4311**

SRAMAYEVA JAYATHE
NARAYANA®
EDUCATIONAL INSTITUTIONS

Toll Free: 1800 102 3344 #YourDreamsAreOurDreams www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

JEE ADVANCED 2025లో
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
1000 లోపు
205 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
కర్నూలు
fb.com/vaartha Digital
Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50

Sri Chaitanya IIT-JEE
LONG-TERM 2026
ADMISSIONS OPEN
క్లాసులు
6 జూన్ 2025 నుండి ప్రారంభం

JEE ADVANCED 2025 RESULTS

40 Years of Excellence

Infinity Learn

## శ్రీచైతన్య ప్రోగ్రాములు మరియు విద్యార్థుల నిరంతర సాధనతోనే నేటి IIT ర్యాంకుల ప్రభంజనం

JEE ADVANCED 2025లో ఆలిండియా 1st ర్యాంక్ సాధించిన విద్యార్థి శ్రీచైతన్య విజయవాడ స్కూల్ విద్యార్థే.
ఈ ఫలితాలతో స్కూల్ ఫౌండేషన్‌లో నైనా, ప్రోగ్రామ్స్‌లో నైనా శ్రీచైతన్యకు పోటీ లేదని మరోసారి రుజువైంది.

ALL INDIA RANK 1
VIJAYAWADA Sri Chaitanya Techno School Student
D G RUTVIK SAI | H.T. No: 256055278 (OBC)

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 50 లోపు 18 ర్యాంకులు

Rank 3 MAJID HUSAIN | HT NO: 251134112*
Rank 5 UJJWAL KESARI | HT NO: 252016104*
Rank 6 C AKSHAT KUMAR | HT NO: 254065055*
Rank 11 ARNAV NIGAM | HT NO: 251109039

Rank 16 DEVDUTTA MAJHI HT No: 255053116*
Rank 18 D G RUTVIK SAI HT No: 256055278
Rank 19 VANGALA AJAY REDDY HT No: 256131009
Rank 23 AKSH GOGI HT No: 252071075*
Rank 26 P H SAI SURYA KARTHIK HT No: 256033006
Rank 27 SARKAR SAMUDRA HT No: 252071105*
Rank 30 OM PRAKASH BEHERA HT No: 252021018*
Rank 32 S SAI RISHANTH REDDY HT No: 256165327
Rank 34 SAMYAK CHOUDHARY HT No: 252048248*
Rank 35 BHAVESH JAYANTHI HT No: 251043080
Rank 36 ADVAY MAYANK HT No: 252104113*
Rank 37 KARMANYA GUPTA HT No: 252081477*
Rank 42 MD ANAS HT No: 252046210*
Rank 45 RAMIT GOYAL HT No: 257001113*

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100 లోపు 29 ర్యాంకులు

RANK 52 MAULIK JAIN HT. NO. 252079407*
RANK 54 GARV HT. NO. 252056188*
RANK 59 LARISSA HT. NO. 252079071*
RANK 60 ARYAN BALABADRULA HT. NO. 256132077
RANK 63 SAMYAJYOTI BISWAS HT. NO. 255058456*
RANK 64 AARUSH ANAND HT. NO. 251006176*
RANK 72 RUSHMITH BANDARI HT. NO. 256168048
RANK 78 KORIKANA RASAGNYA HT. NO. 256057046
RANK 87 LAKSHYA SHARMA HT. NO. 252070079*
RANK 91 PRASAD RUCHI HT. NO. 251113130*
RANK 95 KAVYA AGGARWAL HT. NO. 252079121*

ఆలిండియా ఆల్ కేటగిరిలో 10 లోపు 8 ర్యాంకులు

RANK 1 D GNANA RUTVIK SAI HT. NO. 256055278 ^
RANK 3 MAJID HUSAIN HT. NO. 251134112 *
RANK 4 P H S SURYA KARTHIK HT. NO. 256033006 ^
RANK 5 ARYAN BALABADRULA HT. NO. 256132077 ^
RANK 5 UJJWAL KESARI HT. NO. 252016104 *
RANK 6 C AKSHAT KUMAR HT. NO. 254065055 *
RANK 7 RUSHMITH BANDARI HT. NO. 256168048 ^
RANK 8 K RASAGNYA HT. NO. 256057046 ^

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 29 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు 113 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000 లోపు 205 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరి 1000 లోపు 745 ర్యాంకులు

4,212+ JEE ADVANCED - 2025 లో వివిధ కేటగిరిల్లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

SCAN QR CODE FOR WEBSITE

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / ATS
# Gen-EWS | * OBC-NCL | ^DLP

## IIT-JEE & NEET LONG-TERM 2026

FOR NEET ADMISSIONS CONTACT : 040 66 06 06 06

IIT-JEE LONG-TERM మొదటి బ్యాచ్ క్లాసులు ప్రారంభం: 6 జూన్ 2025

FEES CONCESSIONS

| ALL INDIA / STATE RANKS | JEE MAIN-2025 | JEE ADV-2025 | AP EAPCET-2025 | TS EAPCET-2025 |
|---|---|---|---|---|
| <=2500 | 100% | 100% | 80% | 80% |
| <=5000 | 100% | 100% | 60% | 60% |
| <=10000 | 75% | 75% | 30% | 30% |
| <=20000 | 50% | 50% | 20% | 20% |
| SC/ST/PW BEST RANKERS | 60% | 60% | | |

*Best of one is taken into Consideration *పై రాయితీలు పరిమిత కాలం వరకే

VIJAYAWADA
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666 9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

VISAKHAPATNAM
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM - RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM - RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

HYDERABAD
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
• NASA Trips
• Gadgets
• Cash Prizes

SCORE 2025 FOR GRADES 7-12
INDIAS LARGEST SCHOLARSHIP EXAM

For students of classes 3 to 11 (CBSE & STATE) రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions Infinity Learn
Scan the QR code for Registration
Exam Dates
28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025

శ్రీచైతన్య విద్యాసంస్థలు

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

వార్త

చాతుర్యం వల్ల కష్టాలను అధిగమించొచ్చు,
సోమరితనం కష్టాలను కొని తెస్తుంది.

-ఐ.జాన్సన్

# పొంచి ఉన్న క్షీర సంక్షోభం!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. ఇది అది అని కాదు అన్ని కల్తీమయమైపోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీఅవేవీ అడ్డుకోలేకపోతున్నాయి. భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాలుగా మారుతున్నదని అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేదో మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అధికశాతం కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహారభద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శ్యాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని నిలదీసింది. ఈ దురాగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికార గణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా ముప్ఫైశాతం లోటు ఉన్నట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. హోటళ్లలో విక్రయించే పన్నీర్‌బటర్ మసాలా వంటికూరల్లో సింథటిక్ పాలనే అధికంగా వాడుతున్నట్లు ఎన్నోసార్లు పట్టుబడిన సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలు చేస్తే భారీ ఎత్తున కల్తీ బయటపడింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడుతున్నారు. గత నెలలో కూడా పట్టుబడ్డాయి. అంతకుముందు ఒక పాల వ్యాపారి ఇంటిపై దాడి చేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనాలతో తయారు చేసిన పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడ బడితే అక్కడ, ఏ నీళ్లు అంటే ఆ నీళ్లు పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం చూపుతున్నదో గుర్తించడంలేదు. మరొక పక్క పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంత గా సఫలీకృతం కావడం లేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను కోట్లాది రూపాయల వ్యయంతో సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటు కాక ఎనభైశాతం మంది లబ్ధిదారులు పాడిపశువులను అమ్ముకున్నారు. చివరకు పరిస్థితి ఎలా వచ్చిందంటే గ్రామాల నుంచి నగరాలకు, పట్టణాలకు కాకుండా నగరాలు, పట్టణాల నుండే గ్రామాలకు పాలప్యాకెట్లు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డైరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరల్లో చేరుకున్నాయి. రాయితీలు, సబ్సిడీలు అన్నదాతలకు సకాలంలో అందడం లేదు. అందుకే రైతులు దానిని వదిలించుకునేందుకు ఆరాటపడుతున్నారు. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడిపెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. ఆ కోణంలో భారత్‌అడుగులు వేయాల్సిన అవసరం గూర్చి కూడా ఆయన పదేపదే చెప్పారు. కానీ ఆ దారిలో అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా, మరెన్నో సబ్సిడీలు ఇస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలతోసహా భూముల ధరలు విపరీతంగా పెరగడంతో పశువులను మేపుకునేందుకు బీడుభూములు కరవైపోయాయి. రైతులు ఎవరి భూములకు వారు పటిష్టమైన కంచెలు వేసుకుంటున్నారు. ఫలితంగా దాణానో, గడ్డో కొని వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అది రైతుకు గిట్టుబాటు కావడంలేదు. ఫలితంగా చిన్నసన్నకారు రైతుల్లో అధికశాతం పాడిపరిశ్రమకు మంగళంపాడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు క్షేత్ర స్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు చేయూతనిస్తేతప్ప ఈ సమస్య అధిగమించే అవకాశాలుకన్పించడం లేదు. ఇందులో నిర్లక్ష్యంచేస్తే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం మరింతగా పెరిగి అది పూడ్చేందుకు కల్తీపాలు విస్తరించి ప్రజారోగ్యాన్ని కాటువేయక తప్పదు.



బాధ్యతని ఇతరులపై మోపడం కన్నా పంచుకోవడంలోనే ఉపశమనం ఉంటుంది.

జార్జ్ ఇలియట్



మనకున్న దానితో సంతృప్తిపడడం సబబే అయినా మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.

షేక్‌స్పియర్

# మళ్లీ సాధారణ మణిపూర్ సాధ్యమా?

**రెండుతెగల విషయంలో పారదర్శకత ప్రదర్శించని, తమ తెగ కొమ్ముకాయాలనే అధికారుల వల్లనే ఈ పరిస్థితులు వచ్చాయని చాలా మంది పరిశీలకులు నమ్ముతున్నారు. అలాంటి లోపాలను పరిగణనలోకి తీసుకొనే చర్యలు కేంద్రం తీసుకుంటే క్రమేపీ విభజనతో కూడిన ఆలోచనా విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజాపాలనను నెలకొల్పాలని, రాష్ట్రపతి పాలనను తీసేయాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఎక్కువ మంది ఎమ్మెల్యేలు పలు సపోర్టు చేస్తారని వారి వాదన. హ్రస్వదృష్టితో కాకుండా, పారదర్శకంగా దూరదృష్టితో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు, తొందరపడకుండా, స్వలాభం చూసుకోకుండా తీసుకోగలుగుతేనే ప్రజలలో మళ్లీ నమ్మకం ఏర్పడి మణిపూర్ మామూలు స్థితికి వచ్చే అవకాశం ఉంది. ఇరుతెగల ప్రజాప్రతినిధుల ఏకాభిప్రాయం సాధించగలుగుతేనే మణిపూర్‌లో శాంతి ఏర్పడుతుంది.**



రావులపాటి సీతారాంరావు

పహల్గాం సంఘటన కొన్ని అత్యంత ప్రాధాన్య విషయాలను మరుగుపడేసింది. వాటిల్లో మణిపూర్ ఒకటి. జాతుల మధ్యవైరం, మణిపూర్‌ను అల్లకల్లోలం చేసింది. బిజెపి పార్టీకి చెందిన ముఖ్యమంత్రి ఎన్. బిరేన్‌సింగ్ రాష్ట్రంలో చెలరేగిన అల్లర్లను కంట్రోల్ చేయడంలో విఫలమయినందున మూడు నెలల క్రిందట ప్రసిడెంట్ పాలన ఆ రాష్ట్రంలో ప్రకటించడం జరిగింది. రాష్ట్రపతి పాలనతో చాలావరకు అల్లర్లు, వీధుల్లో కాల్పులు సద్దుమణిగాయి. మే 2023 నుంచి మొదలైన ఈ శాంతి భద్రతల సమస్య కొంతవరకు నియంత్రణలోకి వచ్చినట్లుగా ఉంది. పోలీసుల నుంచి లూఠీ చేయబడ్డ తుపాకులూ, మందుగుండు సామాగ్రి మిలిటెంట్లు తిరిగి ఇచ్చేశారు. వీధుల్లో ఇదివరకటిలా ఇష్టమొచ్చిన రీతిలో తిరగటం మానేస్తారు. అయినంతమాత్రాన పూర్తిగా శాంతిస్థాపన మణిపూర్‌లో జరిగినట్లుగా భావించటం తగదు. ప్రజల రాకపోకలు, సరుకుల రవాణా, హైవేస్‌లోనూ పర్వత ప్రాంతాల్లోనూ, లోయ ప్రాంతాల్లోనూ సాధారణ స్థాయిలో ఇంకా ఇబ్బందులు లేకుండా జరిగే పరిస్థితులు రాలేదు. మైతీయి, కుకీజో అనే రెండు తెగల మధ్య 2023 సంవత్సరం నుంచి అనేక విషయాలల్లో వైషమ్యాలు వచ్చాయి. మైతేయి తెగ ఇంఫాల్ వాలీ ప్రాంతంలో, కుకీజో తెగ చుట్టుపక్కల ఉన్న పర్వత ప్రాంతాల్లో నివసిస్తారు. భూ తగాదాలూ, వనరులు పంచుకోవటంలోనూ, అవకాశాలు అందిపుచ్చుకోవటంలోనూ, మణిపూర్ రాష్ట్రంలోని ఈ రెండు గ్రూపుల మధ్య శాంతి భద్రతలు స్తంభించే స్థాయికి సంఘర్షణలు చెలరేగాయి. ప్రసిడెంట్ పాలనతో అస్తవ్యస్త పరిస్థితులు ఈ మధ్యనే కొంత కుదుటపడ్డాయి. కానీ సంఘర్షణకు దారితీసిన సమస్యలు పరిష్కారం లేకుండా అంతే ఉండటం వల్ల సర్దుబాటు స్థితి వచ్చిందని చెప్పలేం. పర్వత ప్రాంతాల్లోని ప్రజలూ, వ్యాలీలోని వారు ఇంకా వారివారి నివాసాలకూ, గ్రామాలకూ చేరుకోలేదు. సంఘర్షణల అదుపు తర్వాత కూడా భయం భయంగా బయటనే కాలం గడుపుతున్నారు. షిరుయిలిల్లీ ఫెస్టివల్ ఇంపాల్ వ్యాలీలో ఈ మధ్య జరిగినప్పుడు ఆ ప్రాంతం జిల్లా యుక్రుల్‌లోకొన్ని సంఘటనలు జరగడంతో మళ్లీ ఇబ్బందుల్లోనే ప్రజలు గడుపుతున్నారా అనే అనుమానం కలుగుతున్నది. స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు బస్సు కొందరు పత్రికా విలేకర్లతో కుకీ-జోకు దగ్గరగా ఉన్ననివాస ప్రాంతాల్లోకి వచ్చినప్పుడు కొందరు సెక్యూరిటీగా ఉన్నవారు బస్సుకు స్టేట్ పేరును కప్పిపుచ్చే విధంగా స్టికర్స్ అంటించడంతో రగడ ప్రారంభమయింది. ఏ గొడవలూ తలెత్తకుండా చేయడానికి భద్రంగా బయటకు పోవడానికి బహుశా జర్నలిస్టులు ఆవిధంగా చేసి ఉండవచ్చు. కానీ అక్కడివారు ప్రత్యేక రాష్ట్రం కోసం, ఆ విధంగా మణిపూర్ రాష్ట్రం పేరును కప్పిపుచ్చారని తప్పుగా అర్థం చేసుకున్నారు. కుకీ-జో పర్వత ప్రాంతంలోని ప్రజలు కోరుకుంటున్నది ప్రత్యేక రాష్ట్ర హోదానే. అయితే గొడవ పతాకస్థాయికి చేరుకోక మునుపే ఫెస్టివల్ నిర్వహిస్తున్నవారు గట్టిగా గొడవ చేసే



వారిని కట్టడి చేయడంతో పరిస్థితి సద్దుమణిగింది. కేంద్ర ప్రభుత్వానికి మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పటం ఒక గడ్డు సమస్యగానే మిగిలింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఇరు పక్షాల వారిని అంటే ఇరు తెగలవారిని గట్టి చర్యలతో అదుపులో పెట్టకపోతే శాంతిభద్రతలకు భంగం మాట అటుంచి మరింత కల్లోల మణిపూర్‌ను చూడక తప్పదేమో! రాష్ట్రపతి పాలన కేవలం నిప్పుల మీద నీళ్లు చల్లడం లాంటిదే. అసలు మూలాల్లోకి వెళ్లి వాలీలోని ప్రజలకూ పర్వతశ్రేణి ప్రజలకు ఒక అవగాహన త్వరితగతిన కుదర్చకపోతే మణిపూర్ రాష్ట్రం ఒకే రాష్ట్రంగా మనుగడ సాగించడం అసాధ్యమేమో. రెండు తెగలను రెచ్చగొట్టే రాజకీయాలనూ, నాయకులనూ అదేధోరణిలో నిర్లిప్తంగా ఉపేక్షిస్తే, పరిస్థితులు కేంద్ర పరిధి దాటిపోవచ్చు. భారతదేశంలోని ప్రాంతీయ ప్రజల అనుభవాలనూ, వారి ఉద్యమాలనూ ఒక్కసారి తిరిగేసి చూసుకుంటే విభేదాల కారణాలు కేవలం మాటపట్టింపుతోనో, పదవి రాని పరిస్థితిలోనో, ఇగోల వల్లనో రాజకీయ నాయకులు నిప్పును రాజేసి, మంటను ప్రజ్వలింపచేసి వెనక్కురాని పరిస్థితులను కల్పించి రెండు కాదు, మూడు నాలుగు రాష్ట్రాలుగా ప్రజలను విభజించే విధంగా వాతావరణాన్ని విజయవంతంగా కల్పించగలరు. మణిపూర్ కాకులు చింపిన విస్తరికాక మునుపే కేంద్రం కఠిన చర్యలు, సమయోచిత కారణాలతో తీసుకోగలుగుతేనే మణిపూర్ విభజింపబడని రాష్ట్రంగా ఉంటుంది. కేవలం తెగలను ముందుపెట్టుకొని విధ్వంసాన్ని సృష్టించే వారిని తగు రీతిలో అదుపులో ఉంచక తప్పని పరిస్థితి. శాంతికోసం రాజకీయంగా మణిపూర్ ప్రజల శ్రేయస్సు కోసం కేంద్రం కూడా ఎత్తుగడలు వేయకతప్పదు. అయితే ప్రభుత్వంలోని పార్టీ మనుగడ కోసం ఆ సర్దుబాట్లు తలపెట్టే, బిజెపి పార్టీ మణిపూర్‌లో అధికారంలో ఉండికూడా వెనకడుగు వేయాల్సిన పరిస్థితులు ఏర్పడటం మరిచిపోకూడదు. మెజార్టీ ఒప్పుదలను సాధించే విధంగా కేంద్రం మణిపూర్‌లో అడుగులు వేయాలి. శాంతి పరిరక్షణ తర్వాత ప్రభుత్వం ఎవరు ఏర్పాటు చేయాలి అన్నది సమస్య కాదు. ఎవరు ప్రభుత్వంలోకి వచ్చినా మణిపూర్‌లోని రెండు తెగల ప్రజలు ఒకే తాటిమీద మనుగడ సాధిస్తున్నాయా లేదా అన్నదే ముఖ్యమైన అంశంగా తీసుకోదల్చుకున్న చర్యల్లో భాగంగా ఉంటేనే పరిష్కారాలు ఫలవంతంగా ఉంటాయి. ఆమోదయోగ్యమైన వాతావరణ ఏర్పడుతుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ వ్యవస్థలపై అపనమ్మకం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులూ అక్కడి పరిస్థితుల అవగాహన ఉన్న వారూ అంటున్నారు. రెండుతెగల విషయంలో పారదర్శకత ప్రదర్శించని, తమ తెగ కొమ్ముకాయాలనే అధికారుల వల్లనే ఈ పరిస్థితులు వచ్చాయని చాలా మంది పరిశీలకులు నమ్ముతున్నారు. అలాంటి లోపాలను పరిగణనలోకి తీసుకొనే చర్యలు కేంద్రం తీసుకుంటే క్రమేపీ విభజనతో కూడిన ఆలోచనా విధానంలో మార్పు వచ్చే అవకాశం ఉంది. మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని, ప్రజాపాలనను నెలకొల్పాలని, రాష్ట్రపతి పాలనను తీసేయాలని కొందరు ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఎక్కువ మంది ఎమ్మెల్యేలు పలు సపోర్టు చేస్తారని వారి వాదన. హ్రస్వదృష్టితో కాకుండా, పారదర్శకంగా దూరదృష్టితో కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు, తొందరపడకుండా, స్వలాభం చూసుకోకుండా తీసుకోగలుగుతేనే ప్రజలలో మళ్లీ నమ్మకం ఏర్పడి మణిపూర్ మామూలు స్థితికి వచ్చే అవకాశం ఉంది. ఇరుతెగల ప్రజాప్రతినిధుల ఏకాభిప్రాయం సాధించగలుగుతేనే మణిపూర్‌లో శాంతి ఏర్పడుతుంది. ●

# అదుపులేని మైక్రోఫైనాన్స్‌ల ఆగడాలు!

కామిడి సతీష్ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాలలో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలు శృతి మించిపోతున్నాయి. గతంలో పలువురు పేద మహిళల ప్రాణాలు బలిగొన్న మైక్రో ఫైనాన్స్‌లు మళ్లీ విజృంభిస్తున్నాయి. పేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా పతనం చేస్తూ వారిపాలిట శాపంగా మారిన మైక్రో ఫైనాన్స్‌లను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం నిషేధించింది. తిరిగి పుంజుకున్న మైక్రో ఫైనాన్స్‌లు ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పడగ విప్పుతున్నాయి. తీసుకున్న రుణాన్ని ప్రతీవారం చెల్లించాల్సిన మైక్రోఫైనాన్స్‌ల ఊబిలో పేదవర్గాలు కూరుకుపోతున్నాయి. మరోసారి పాత దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు. సమభావన సంఘాలు, స్త్రీనిధి, ముద్ర తదితర రూపకాలలో ప్రభుత్వం రుణాలను అందిస్తున్నప్పటికీ పలువురు మహిళలు తక్షణ ఆర్థిక అవసరాల కోసం మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ తిరిగి చెల్లింపులో ఇబ్బందులకు గురవుతూ మానసిక, ఆర్థిక క్షోభకు గురవుతుండగా నెలవారీగా చెల్లించాల్సిన బ్యాంకు లింకేజీ రుణాలను చెల్లించలేకపోతున్నారు. దీంతో మైక్రో ఫైనాన్స్‌ల ఆగడాలను ప్రారంభంలోనే నియంత్రించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భారత బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల చెల్లింపులో మహిళా సంఘాలే అగ్రగామిగా ఉంటున్నాయి. ఏ ఒక్క సభ్యురాలు రుణ వాయిదాల చెల్లింపులో ఆలస్యం చేసినా మిగతా సభ్యులు బాధ్యత వహిస్తూ ఆ మహిళతో రుణవాయిదా చెల్లింపచేయడమో లేదా తామే భరించడమో చేస్తున్నారు. దీంతో మహిళా సంఘాల రికవరి సుమారు 100 శాతంగా ఉంటోంది. దీంతో మహిళల ఆర్థిక అవసరాలు, రుణాల చెల్లింపులో నిజాయితీని ఆసరాగా చేసుకుంటూ పలు మైక్రోఫైనాన్స్‌లు విజృంభిస్తున్నాయి. ఆర్‌బీఐ అనుమతులు, నిబంధనల మేరకే మైక్రోరుణాల మంజూరు ప్రక్రియను నిర్వహిస్తున్నామంటూ మైక్రోఫైనాన్స్‌ల ఏజెంట్లు పట్టణాలలోని బస్తీలు, గ్రామాల్లో ఇల్లిల్లు తిరుగుతున్నారు. 10 మందితోసంఘాలు ఏర్పాటు చేయించి రుణ మంజూరు తంతును పూర్తిచేసి వారంవారం రుణ వాయిదాలను వసూలు చేస్తున్నారు. మొదటి విడతగా ఒక్కో సభ్యురాలికి రూ.30వేల మైక్రో రుణం మంజూరు చేస్తూ క్రమేపీ రుణపరపతిని పెంచుతున్నారు. అంతేకాక ఆస్తులపై మార్టిగేజీ లోన్‌లు కూడా



ఇస్తున్నారు. దీంతో పలువురు మహిళలు సంఘాలుగా ఏర్పడిన స్తోమతకు మించి మైక్రోరుణాలను స్వీకరిస్తూ చెల్లించలేక చతకిలపడుతున్నారు. రుణ వాయిదా చెల్లించే రోజున ఇంటికి తాళంపెట్టి వెళ్తున్న సందర్భాలు, ఫోన్‌లో అందుబాటులో ఉండని పరిస్థితులు పెరుగుతున్నాయి. దీంతో సంఘం మిగతా సభ్యులు, మైక్రోఫైనాన్స్ ప్రతినిధులు సభ్యురాళ్ల ఇంటి ముందు గొడవలు చేస్తున్నారు. గతంలో రుణగ్రహితలైన సభ్యురాళ్లు మరణిస్తే రుణ చెల్లింపు జరిపే వరకు అంత్యక్రియలు నిర్వహించకుండా అడ్డుకున్న పరిస్థితులు ఉండేవి. నేడు కూడా అలాంటి దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. మహిళలతోపాటు పురుషులు కూడా సంఘాలుగా ఏర్పడి మైక్రోరుణాలు పొందుతుండటంతో ఆయా కుటుంబాలపై ఆర్థిక భారం మరింత పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో వేలాది మైక్రోఫైనాన్స్‌లు వున్నా అన్ని చెన్నై రాష్ట్రం నుండే కార్యకలాపాలు నిర్వహిస్తూ ఉన్నాయి రూ.30 వేల నుంచి రూ.2లక్షల వరకు ఇస్తున్న రుణాలను 48 వారాల్లో సమ వాయిదాలతో చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క వాయిదా చెల్లింపులో ఆలస్యం జరిగినా భారీ జరిమానాతో వసూళ్లుచేస్తున్నారు. సకాలంలో వాయిదాలు చెల్లించని రుణ గ్రహితల పరువును బజారులో నిలదీస్తున్నారు. దీంతో వాయిదాల చెల్లింపునకు కూడా పలువురు మహిళలు అధిక వడ్డీతో అప్పులు చేస్తున్న పరిస్థితి. ఈ క్రమంలో మైక్రోఫైనాన్స్‌లను నిషేధించాలంటూ మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేనిపక్షంలో పలు పేద కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదాలు ఉన్నాయి. అవగాహనరాహిత్యం, ఆర్థిక అవసరాలకోసం అధికవడ్డీతోరుణాలు తీసుకుంటున్న పలువురు మహిళలు వాయిదాలు చెల్లించలేక మొహం చాటేస్తున్న పరిస్థితిఉంది. స్తోమతకు మించి రుణాలు మంజూరు జరుగుతుండడంతో తిరిగి చెల్లించలేక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ప్రభుత్వంస్పందించకుంటే త్వరలోనే గత దుర్ఘటనలు పునరావృత్తమయ్యే ప్రమాదం ఉంది. మైక్రో ఫైనాన్స్‌ల రుణాలతో సమ భావన, స్త్రీనిధి రుణాలను పలువురు మహిళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. మైక్రోరుణవాయిదా ప్రతీవారం చెల్లించాల్సి ఉండడంతో బ్యాంకు లింకేజీ రుణాలను మహిళలు సక్రమంగా చెల్లించలేకపోతున్నారు. వారంవాయిదా చెల్లింపులోఏమాత్రం ఆలస్యంజరిగినా మైక్రోఫైనాన్స్ ఏజెంట్లు సంబంధిత మహిళలను వేధింపులకు గురిచేస్తున్నారు. దీంతోప్రభుత్వం మైక్రో ఫైనాన్స్‌లపై చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో లింకేజీ రుణాల బకాయిలు పెరుగడంతో పాటు పలువురు మహిళల జీవితాల్లో మైక్రో రుణాలు తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రభుత్వాలు వీని మీద ఆంక్షలు విధించాలి. ●

# ప్రజావాక్కు



## తెలగ కులాన్ని బీసీగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్ని రంగాల్లో వెనకబడి కుంగిపోతున్నా తెలగ కులాన్ని బీసీగాగుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్న తెలగ కులాన్ని బీసీగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగకులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగులు సంపాదించలేకపోయాం. రాజకీయాల్లో రాణించలేకపోయం. అందుకే మా జీవితాల్లో ప్రగతి సూర్యోదయాన్ని చూడలేకపోయాం. మా కన్నీటి కథలు పాలించే ప్రభుత్వాలను కదిలించలేకపోయాయి. ఇది చాలా బాధాకరం. అందుకే ఉత్తరాంధ్రలో తెలగకులాన్ని జాగృతం చేయడానికి కంకణం కొట్టుకుంటున్నాం.

- గన్ని అశోక్ కుమార్, విశాఖపట్నం

## మహానాడు తీర్మానాలు

ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో అనేక అద్భుతమైన తీర్మానాలు ఆమోదించడాన్ని గమనించడం హర్షదాయకం. రైతు సంక్షేమం, యువత ఉపాధి, మహిళాసాధికారత, ఆర్థిక స్వావలంబన, పేదరిక నిర్మూలన, సమానత్వం వంటి అనేక కీలక అంశాలపై పార్టీ తీసుకున్న స్పష్టమైన దిశ, అభివృద్ధిపట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. అయితే ఇటువంటి సదస్సుల్లో తీర్మానాలుచేయడం ఒక్కటేసరిపోదు. అవి కేవలం ప్రకటనలుగా, కాగితాలపైనే మిగిలిపోకుండా, కార్యాచరణ రూపంలో అమలవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. తీర్మానాలు ఆచరణలో పెట్టగలిగితే, ఆంధ్రప్రదేశ్ తిరుగులేని అభివృద్ధి దిశగా అడుగులు వేయగలదు. ప్రజలు నమ్మే నాయకత్వం అంటే మాటకంటే మించి చేసే కార్యం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉపాధి హామీ కార్యక్రమాలు చేపట్టాలి

భూమి అభివృద్ధి కార్యక్రామాలవల్ల భూమి చదును పనుల వల్ల రైతు కోణంలో ఉపాధి హామీపని రైతులకు ఉపయోగకరంగా మారుతుంది. బీడు భూమినిసాగులోకి తేవడంవల్ల రైతు భూమి పంటకు యోగ్యంగా మారడం వల్ల రైతుసంపద కూడా పెరుగుతుంది. ప్రభుత్వం ఇటువంటి పనిని ప్రోత్సహించాలి.

- భారత అవినాష్, జనగామ

## బి.ఆర్.ఎస్‌లో లుకలుకలు

బి.ఆర్.ఎస్.పార్టీ రాజకీయ, కుటుంబ లుకలుకలతో, కాంగ్రెస్, బి.జె.పి.ల ప్రభావంతో నీరసించి వెనుకబడిపోతున్నది. అయినా కె.టి.ఆర్, హరీష్ రావులు తమ నైపుణ్యంతో పార్టీ మనుగుడుకు భంగం రాకుండా కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎండగడుతూ ముందుకు సాగుతున్నారు. ఈ మధ్యలో కె.సి.ఆర్. తనయ కవిత తన రహస్య లేఖ బహిర్గతం కావడంతో బి.ఆర్.ఎస్. పార్టీ పునర్వికాసానికి బీటలు పడుతున్నాయి. ఆమె కాంగ్రెసు పార్టీలో చేరతారని, కొంతమంది ఎమ్.ఎల్.ఏ.లను తనతో తీసుకువెడతారని వార్తలు వైరల్ అయ్యాయి. జాగృతి పార్టీ పెడతారనివస్తున్నవార్తలు వాస్తవరూపం దాలిస్తే బి.ఆర్.ఎస్. బలం పలుచబడిపోవడం ఖాయం. ఆంధ్రలో షర్మిల రాజకీయ పాత్రను ఎవరూ పట్టించుకోవట్లేదు. ఇదే పరిస్థితిని తెలంగాణాలో కవిత ఎదుర్కొనవలసి వస్తుంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## శాంతికి మార్గం చూపే సాధనం

మంచితనాన్ని మించినది ఏదీ లేదు. కరడు రాతి గుండెను సైతం కరిగించగల శక్తి మంచితనానికి ఉంది. మంచితనం గల మనిషి సాటి మనిషికి సాయం చేస్తాడు. తన మంచితనంతో శత్రువును సైతంమిత్రుడిగా చేసుకోగలుగుతాడు. అందరికి అవసరంగా నిలుస్తాడు. ఈ విధంగా మంచితనం మనిషికి ఎంతో మేలు చేస్తుంది. అందుకే సమాజంలో ప్రతిఒక్కరు మంచితనంతో మసలుకోవటం అలవరుచుకోవాలి. మంచితనం కరవైతే సమాజంలోశాంతిసౌఖ్యాలు కూడాకరవవుతాయి. శాంతి సౌఖ్యాలకు మార్గం చూపే సాధనం నిస్సందేహంగా మంచితనమే.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంతా రాజకీయమే

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక పాకిస్థాన్‌తో మూడుసార్లు యుద్ధం జరిగింది. ఆ మూడుసార్లు భారతే విజయం సాధించింది. అప్పట్లో లక్షలాది మంది సైనికులు, అత్యాధునిక ఆయుధాలు భారత్ వద్ద లేకపోయినా, పాక్‌పై అలవోకగా విజయంసాధించగలిగింది. అయితే ఆసమయంలో ప్రధాన మంత్రులుగా ఉన్నవారు సైనికులు సాధించిన విజయాలను తమ విజయాలుగా చెప్పుకోలేదు. ఎలాంటి ప్రచారం చేసుకోలేదు. యుద్ధం చేసి గెలిచింది సైనికులు కాబట్టి. ఆ సమయంలో ప్రధాన మంత్రులుగా ఉన్నవారు ఇతర రాజకీయ నాయకులు విజయోత్సవాలను చేసుకోలేదు.

-మిథునం, హైదరాబాద్

# వృత్యంతర శిక్షణ ఉపాధ్యాయులకు ఉపయోగమేనా?

భాస్కర్ యలకంటి

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని కొఠారి కమిషన్ వ్యాఖ్యానించింది. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి. తరగతి గదిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకొని ఎప్పటికప్పుడు నవీకరణ చెందవలసిన ఆవశ్యకత ఉన్నది. బోధనలో సరికొత్త మెలకువలను, బోధనకు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడంతోపాటు నూతన వ్యూహాలకు పదును పెట్టడానికి గాను తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ(ఎస్సీ ఈఆర్టీ) నిత్యం ఉపాధ్యాయ లోకాన్ని సన్నద్ధం చేస్తున్నది. అందులో భాగంగానే పాఠశాలలు ప్రారంభం కావడానికి ముందే వేసవికాలంలో వృత్యంతర శిక్షణకు శ్రీకారం చుట్టింది. దీనికి గాను రాష్ట్ర, జిల్లా స్థాయిలలో శిక్షణ పొందిన రిసోర్స్‌పర్సన్స్ మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణను అందిస్తున్నారు. పిల్లల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలు లేవని పలునివేదికలు ఘోషిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లల్లో కనీస అభ్యసనా సామర్థ్యాలను తీసుకువస్తూనే వాటిని మరింతగా మెరుగుపరిచే క్రమంలో ఉపాధ్యాయునికి ఎదురయ్యేసవాళ్లకు ఈ వృత్యంతర శిక్షణ పరిష్కార మార్గాలను ఏ మేరకు చూపెడుతుందో పరిశీలిద్దాం! పిల్లల్లో అభ్యసన స్థాయి భేదాలు ఉండడం, ఆ అంతరాలను పూడ్చడానికి సరైన వ్యూహాలు కొరవడడం, దానికి తగ్గ సమయం కూడా లేకపోవడం వంటి లోపాలను గుర్తించిన పరిశోధన మండలి వాటిని సవరించడం కోసం ఈ వృత్యంతర శిక్షణకు పూనుకుంది. అభ్యసన సామర్థ్యాలను స్థాయిల వారీగా పెంపొందించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిక్షణలో భాగంగా రూపొందించిన కరదీపిక ఉపాధ్యాయునికి మార్గదర్శిగా నిలుస్తుందని, తార్కిక ఆలోచనకు పదునుపెడుతున్నదని, పిల్లల అభ్యసనంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడానికి కొన్ని వ్యూహాలను అందించిందని, పాఠ్యపుస్తకాలకు అనుబంధంగా రూపొందించిన వర్క్ షీట్లలో ఉన్న కృత్యాలను ప్రాక్టీస్ చేయడంలో ఉపాధ్యాయునికి అనుసంధాన సాధనంగా ఉపయోగపడుతుందని, అంతేకాక ఉపాధ్యాయుడు క్షేత్రస్థాయిలో అవసరానికి అనుగుణంగా నూతన వ్యూహాలను రచించడానికి సైతం దోహదపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పాఠ్యాంశాలలో అంతర్లీనంగా చోటుచేసుకున్న వివిధ సామర్థ్యాలను కరదీపిక ద్వారా తెలుసుకోవచ్చు. అట్లే మూసపద్ధతి బోధనకు స్వస్తిపలికి కనీస సామర్థ్యాల సాధన



కోసం ఉపాధ్యాయుడు నిశిత పరిశీలన చేయడానికి దోహదపడుతుంది. బోధనలో చోటుచేసుకున్న విభిన్న భావనలలో ఏ భావన విద్యార్థికి అత్యంత ఉపయోగకరమో దాని వైపు ఉపాధ్యాయుడు మొగ్గుచూపేలా చేస్తుంది. ఉదాహరణకు తెలుగు భాషా అభ్యసనంలో భాగంగా వివిధ ఉపగమక్రమాలను ఏర్పర్చుకొని సరైన సమగ్ర ఉపగమనాన్ని నిర్మించుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రాథమిక స్థాయి పిల్లలకు గట్టి పునాది వేయాలనే ఆశయంతో నూతన జాతీయ విద్యా విధానం2020 ద్వారా 'నిపుణ్ భారత్' కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా 'ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ' పేరుతో జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో కనీస సామర్థ్యాల పెంపుతో పాటు అభ్యసన ఫలితాలు రాబట్టడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. పలు రాష్ట్రాలు వీటిని అనుసరిస్తూనే ఆయా రాష్ట్రాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అదనంగా మరికొన్నింటిని జోడించుకుంటున్నాయి. ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీలో గణితం, భాషా పరిజ్ఞానాన్ని పరీక్షించడంతో పాటు ఇప్పుడు పరిసరాల విజ్ఞానాన్ని కూడా మూల్యాంకనం చేయనున్నారు. అంతేకాకుండా ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీకి కృత్రిమ మేధను జోడించి గణితంలో, భాషా పరిజ్ఞానంలో పిల్లల్లో మరింత ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో సాంకేతిక సాధనాలు రూపకల్పన చేయబడ్డాయి. ఐటీ హబ్‌గా ఆవిర్భావం చెందుతున్న తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉందని, దక్షిణ భారతదేశంలోనే రాష్ట్రంగా నిలిచిందని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(అసర్) అనుసరించి దేశంలో తెలంగాణ రాష్ట్రం విద్యా ప్రగతి నివేదికలో అట్టడుగు స్థాయిలో ఉన్నప్పటికీ కరోనా తర్వాత దేశంలోని వివిధ రాష్ట్రాల నివేదికల్ని పరిశీలిస్తే గతంతో పోలిస్తే విద్యా ప్రగతి 6 శాతం వృద్ధి చెందినదని నివేదిక పేర్కొనడం విశ్లేషకుల్ని సైతం ఆశ్చర్యపరిచింది. దీనికి ప్రధానకారణం ఉపాధ్యాయులకు నిరంతరం అందిస్తున్న శిక్షణయే అని తేటతెల్లమైంది. కానీ కేవలం శిక్షణ ద్వారా మాత్రమే విద్యా ప్రగతిలో అనుకున్న స్థాయిని అందుకోలేమని దానికి ప్రభుత్వం కూడా నిర్మాణాత్మక చేయూత అందించవలసి ఉన్నదని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. మరోపక్క బహుళ తరగతి బోధన, బహుళస్థాయి బోధన ఒక సవాలుగా నిలుస్తున్నది. దీన్నిఅధిగమించడానికి విద్యార్థులు తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను సమీప పాఠశాలలో విలీనం చేసి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు అనేకోణాన్ని ఆవిష్కరించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని విద్యాభిమానులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలంటే బడ్జెట్‌లో విద్యకు 30శాతం నిధులు కేటాయించాలని అలాకాకున్నా కనీసం 15-20శాతం వరకు కేటాయించాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు

: fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 10+4 వెల: 6.50

### వరదలతో మణిపూర్ అతలాకుతలం

9లో

### నాన్ బెయిలబుల్ వారంటుపై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్

# కొల్లేరును రక్షించుకుందాం



## ● ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం ● ఉప్పుటేరు డ్రెయిన్ అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు ● 5న రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కల ప్లాంటేషన్ ● సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ టపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లెరు సరస్సుకు సంబంధించిన అనేక అంశాలు సమీక్ష సమావేశంలోనే ఆరా తీసారు. సరస్సుకు సంబంధించిన నివేదికలను ఆయన క్షుణంగా అధ్యయనం చేసారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు. కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ... కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలన్నారు.కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్‌పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి. నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు ఆక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సిఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ..కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిఇసిని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" కొల్లేరు సదస్సు ఆంధ్రా ప్రాంతానికి అత్యంత గుర్తింపు తెచ్చిన లేక్ అన్నారు. ఈలేక్‌ను సుందరంగా తీర్చిదిద్దుకోవాలి. ఆయా తరుణాల్లో దేశ విదే

>>6



వంగాల అజయ్ రెడ్డి



రజత్ గుప్తా



దేవదత్ మాఝి

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో తెలుగు విద్యార్థుల హవా

### ఇడబ్ల్యుఎస్‌లో వంగాల అజయ్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్
### ఒబిసి-ఎన్‌సిఎల్‌లో జ్ఞానరుత్విక్‌సాయి టాప్
### ఆలిండియా మొదటి ర్యాంక్ రజత్ గుప్తా
### వడ్లమూడి లోకేష్ ఆలిండియా టెన్త్
### నేటినుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. జనరల్-ఇడబ్ల్యూఎస్ కోటాలో వంగాల అజయ్‌రెడ్డి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించగా, ఒబిసి-ఎన్‌సిఎల్ కోటాలో ధర్మన జ్ఞాన రుత్విక్ సాయి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో రజత్‌గుప్తా 332 మార్కులతో ఆలిం

>>6

## రేపు సంక్రాంతి, దీపావళి కలిపి చేసుకుందాం

### 4తో కూటమి సర్కార్‌కు యేడాది పూర్తి: డి.సిఎం పవన్



**విజయవాడ, జూన్2, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వంలో, రాష్ట్రంలో కూటమి సారథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి జూన్ 4న ఏడాది పూర్తి కానున్న నేపథ్యంలో ఆ రోజును సంక్రాంతి, దీపావళి పండుగల కలబోతగా చేసుకోవాలని జనసేన నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. జూన్ 4న వాకిళ్లను రంగవల్లులతో అలంకరించండి. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించండి. వైఎస్సార్సీ నేత పీడవిరగడై ఆ రోజుకు ఏడాది పూర్తయిన సందర్భంగా సాయంత్రం ఇళ్ల ముందు దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చండి. ఈ వేడుకల్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి, విస్తృతంగా డిజిటల్ ప్రచారం చేప

>>6

## కాపు ఉద్యమకారులకేసులపై హైకోర్టులో అప్పీలు

### హోంశాఖ నుంచి ఉత్తర్వులు జారీ

**విజయవాడ, జూన్ 2:** కాపు ఉద్యమకారులపై గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులను కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. హైకోర్టులో అప్పీలుచేయాలని పిపిని ఆదేశిస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కాపు ఉద్యమకారులపై కేసులు కొట్టివేస్తూరైల్వేకోర్టు తీర్పు వెలువరించింది.

తాజాగా కూటమి ప్రభుత్వం మళ్లీ తుని ఘటనలో కాపు ఉద్యమకారుల కేసులు విచారించేందుకు సిద్ధమైంది. కాగా ముద్రగడ సహా ఉద్యమకారులపై కేసులు కొట్టేస్తూ గతంలో కోర్టు తీర్పుచెప్పింది. ఈ తీర్పుపై మళ్లీ అప్పీలుకువెళ్లాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయంపై కాపు ఉద్యమకారులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు.

## చంద్రబాబు యేడాది పాలనలో దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి -మాజీ సిఎం జగన్

**విజయవాడ జూన్ 2,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ... వైఎస్సార్‌సి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపి ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చడంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చంద్రబాబు దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది? రాజకీయానుభవంతో

>>6



సోమవారం న్యూఢిల్లీలో ప్రధానిమోడీతో భేటీ అయిన పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

### ఉగ్రవాదం, సైబర్‌నేరాలపై
## భారత్-పరాగ్వే ఉమ్మడిపోరు

### ద్వైపాక్షిక భేటీలో ప్రధానిమోడీ,పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

**న్యూఢిల్లీ, జూన్ 2 :** ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మరియు పరాగ్వే ఐక్యంగా ఉన్నాయని మరియు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణావంటి ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యంగా పనిచేయడానికి అపారమైన అవకాశం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం అన్నారు. పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా పలాసియోస్‌తో ప్రతినిధి బృందం స్థాయి చర్చలలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. మొత్తం సహకారాన్ని విస్తరించే మార్గాలను అన్వేషించడానికి పెనా ఈ ఉదయం మూడు రోజుల భారతదేశ పర్యటనకు ఢిల్లీ చేరు

>>6

## నదులు, కాలువల్లో జలరవాణా

### విజయవాడలో బోట్ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జనార్దన్ రెడ్డి





సోమవారం విజయవాడ కృష్ణానదిలో బోట్ మారథాన్ జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, గోదావరిసహా నదులు, సాగునీటి కాలువల్లో జలరవాణా చేపడతామని ఎపి రాష్ట్ర రోడ్లు,భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి తెలిపారు ..జల రవాణా ద్వారా ప్రయాణికులను తక్కువ ఖర్చుతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు తగిన ప్రణాళికలు రచిస్తున్నాము.. రాష్ట్రంలోని జలరవాణా మార్గాలు.. జల రవాణాకు ఉన్న అపారమైన అవకాశాలపై ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించి అనంతరం అవసరమైన చర్యలు చేపడతామన్నారు. విజయవాడలోని పున్నమి ఘాట్‌లో ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "బోట్ మారథాన్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఏర్పాటు చేసి నేటికి 2 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ ఎగువన "బోట్ మారథాన్" కార్యక్రమంను జెండా ఊపి మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పున్నమి ఘాట్‌కు విచ్చేసిన మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా కృష్ణా నదిలో ఎపి టూరిజంబోటులో పున్నమి ఘాట్‌నుంచి గొల్లపూడి వరకుమంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రయాణించారు. బోటు ప్రయాణంలో భాగంగా.. కొద్దిసేపు బోటును డ్రైవ్ చేసి అందరిని మంత్రి ఆశ్చర్యపరిచారు, "బోట్ మారథాన్" కార్యక్రమంలో భాగంగా కృష్ణానదిలో తమ విన్యాసాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. కృష్ణానదిలో తమ బోటు విన్యాసాలతో ఆహుతులను అబ్బురపరిచిన చిన్నారులను ప్రత్యేకంగా మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అభినందించారు...ఈ "బోట్ మారథాన్" కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్, ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, సంస్థ సిఇ రాఘవరావు పాల్గొన్నారు. ఇక ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ రెండవ వార్షికోత్సవం సందర్భంగా బోటులో మంత్రి జనార్దన్‌రెడ్డి కేక్

>>6

## అమరావతిలో వినూత్న బస్‌స్టేషన్లు

### 165 ఎకరాల్లో నిర్మాణం

### రాయలసీమ, ఉత్తరాంధ్ర, హైదరాబాద్ నుంచి వచ్చే బస్సులకోసం మూడు టెర్మినల్స్

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని పరిధిలోకి వచ్చే నవనగరాలల్లో అత్యాధునిక బస్‌స్టేషన్లు, డిపోలు నిర్మాణాన్ని ఆర్టీసీ చేపట్టనున్నది వీటన్నింటికి 165 ఎకరాలు కేటాయింపు కోరుతూ సిఆర్‌డిఎ (క్రడా)కు ఆర్టీసీ ప్రతిపాదనలను పంపనున్నది. రాజధాని అమరావతికి మున్ముందు ప్రజలరాకపోకలు పెద్ద ఎత్తున పెరగనుండటంతో.. అక్కడ ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించేందుకు వీలుగా అవసరమైన రవాణా సదుపాయాలు కల్పించడంపై ఎపిఎస్‌ఆర్టీసిదృష్టిపెట్టింది. బస్టాండ్లు, డిపోలు, టెర్మినల్స్ నిర్మాణానికి వీలుగా భూములు కేటాయింపు జరిగేలా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు,తదితరాలకు సిఆర్‌డిఎ పరిధిలో భూములు కేటాయించారు. బస్టాండ్లు వంటివి ప్రజలకు అందుబాటులో ఉండే చోట నిర్మించాల్సి ఉంటుంది. అందుకే వీటి కోసం ఇప్పటి నుంచే భూములు తీసుకోవాలని ఆర్టీసి భావిస్తోంది. దీనికి సంబంధించి ప్రతిపానదలు సిద్దంచేసింది. ఈ ప్రతిపాదనలను అనుసరించి బస్టాండ్లు, డిపోలకు 90 ఎకరాలు,అమరావతి మహానగర పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం... పరిపాలన, న్యాయ, ఆర్థిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య, క్రీడా, మీడియా, పర్యాటక రంగాల పేరిట నవ నగరాలు నిర్మిస్తోంది.

ఈ తొమ్మిదినగరాల్లో ఒకో బస్టాండ్, దానికనుగుణంగా డిపోనిర్మించనున్నారు. బస్టాండ్‌కు 5 ఎకరాలు,డిపోకు 5 ఎకరాలు చొప్పున అవసరం ఉంటుందని ప్రతిపాదిస్తునా న్నరు. ఈ డిపోలకు చెందిన బస్సులను ఆయా నగరాల మధ్య నడపడంతో పాటు,రాజధాని ప్రాంతం నుండి ఇటు విజయవాడ అటు గుంటూరుకు రాకపోకలు సాగించే వారి కోసం నడిపిస్తారు. మొత్తం3 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్ ఏర్పాటు చేస్తారు.దూర ప్రాంతాల నుంచి అమరావతికి రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు లేకుండా మూడు చోట్ల ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్ నిర్మించాలని ఆలోచనలో ఆర్టీసీ ఉంది. ఉత్తరాంధ్ర, విశాఖ వైపు నుండి వచ్చే బస్సు కోసం ఒకటి,రాయసీమ జిల్లాలు, చెన్నై, బెంగుళూరు వైపు నుండి వచ్చే బస్సుల కోసం మరొకటి,హైదరాబాద్ వైపు నుండి వచ్చే బస్సుల కోసం ఇంకోటి కలిపి మొత్తం మూడు టెర్మినల్స్ అవసరమని అంచనా అధికారులు వేశారు.అమరావతికి మూడు వైపుల దూర ప్రాంతాల నుండి వచ్చే బస్సులు...రాజధాని లోపలి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా టెర్మినల్స్ అందూటులోకి తీసుకొస్తారు. ఇక్కడి నుండి సిటీ బస్సుల్లో రాకపోకలు సాగించేలా చూస్తారు.ఒక్కో టెర్మినల్‌కు 25 ఎకరాలు చొప్పున మూడింటికి కలిపి 75 ఎకరాలు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

# లారీని ఢీకొన్న కారు


### ఒకే కుటుంబంలోని ఐదుగురు దుర్మరణం

### మృతుల్లో ఐదేళ్ల చిన్నారి, ఎడిబి రహదారిపై దుర్ఘటన

**రాజమహేంద్రవరం సిటీ జూన్ 2, ప్రభాతవార్త:** రంగంపేట మండలం వడిశలేరు ఎడిబి రహదారిపై ఘోరప్రమాదం జరిగింది. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన బావమరిది, అక్క వారి పిల్లలు ఉన్నారు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి ఉంది. రాజానగరం మండలం రఘునాథపురం చెందిన రేలంగి శివన్నారాయణ (45), ఇతని భార్య దేవి(32), కుమార్తెలు హర్షిత( 12), వర్షిత రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడుంగొయ్యిలో నివాసం ఉంటున్న బావమరిది తీగిరెడ్డి శివ (42), ఇతని భార్య భవానీ కుమార్తె ఐదేళ్ల చిన్నారి సాన్వి అందరూ కారులో కాకినాడ బీచ్ వెళ్లి సంతోషంగా గడిపి ఇంటికి తిరిగి సోమవారం సాయంత్రం వస్తున్నారు. మార్గమధ్యంలో రంగంపేట మండలం వడిశలేరు ఎడిబి రహదారి పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న పాల లారీని వేగంగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో శివన్నారాయణ, దేవి, హర్షిత, బావమరిది శివ, ఇతని ఐదేళ్ల కుమార్తె సాన్వి అక్కడికక్కడే మృతి చెందారు. తలకు తీవ్ర గాయాలైన భవానీ, వర్షిణిలను చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు. హర్షిత, వర్షిత కవలపిల్లలు. మృత్యువు ఇద్దరినీ విడదీసింది. జీవితకాలం తోడుగా ఉండాల్సిన బావ బావమరిది మృత్యువులో కలిసి ఆఖరి ప్రయాణం చేశారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులను చూసి హృదయవిషాదంగా బంధువులు భోరున రోదించారు. దీనిపై రంగంపేట పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### 21న విశాఖ వేడుకతో
## 'యోగా'కు మహర్దశ

### 2 కోట్ల ఆంధ్రులకు యోగాలో శిక్షణ
### రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం
### వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక పర్యవేక్షణ




**ప్రభాతవార్త,ప్రతినిధి-విజయవాడ బ్యూరో:** భారతీయ యోగా విశ్వవాప్తంగా జనాదరణ పొందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కసరత్తులు చేస్తున్నాయి. యోగా ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ఇనుమడింపచేసేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 'యోంగాంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసింది. యోగా ప్రతిష్ఠను పతాకస్థాయిలో చేర్చే ప్రక్రియలో భాగంగా.. అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకొని ఈనెల21న విశాఖలో 'యోగాంధ్ర ముగింపు సభను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సభకు ప్రధాని నరేంద్ర మోడీని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి, భారతీయ యోగాకు ప్రపంచ స్థాయి ప్రాచుర్యం కల్పించే దిశగా ప్రయత్నాలు ఆరంభించింది. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయపర్చి ఒక నెలపాటు రాష్ట్ర వ్యాప్తంగా.. సన్నాహక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జూన్ 21 నాటి ప్రపంచ యోగాడేను పురస్కరించుకొని దేశీయంగా పలు ప్రతిష్ఠాత్మక కర్యాక్రమాలు చేపట్టాలని రాష్ట్రాలకు పిలుపునిచ్చింది. ఆమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 'యోగాంధ్ర పేరుతో ప్రత్యేక తరహా కార్యక్రమాన్ని రూపొందించి ఊరూ,వాడా అమలుకు శ్రీకారం చుట్టింది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న యోగాడే విశాఖ సభకు కనీసంగా 5లక్షల పై చిలుకుగానే జనాలను సమీకరించేందుకు రాష్ట్ర సర్కారు ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. 2047 స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ మేరకు సర్వులకు సంపూర్ణ ఆరోగ్యం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తుంది.'యోగాంధ్ర విజయవంతానికి అన్ని అంచెల్లో ప్రభుత్వ యంత్రాగాన్ని, వివిధ ప్రభుత్వ విభాగాలను,శాఖలను భాగస్వాములను చేస్తోంది.

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక పర్యవేక్షణ**

మే 21 నుంచి జులై 21 వరకు.. గ్రామ స్థాయి మొదలుకొని, మండల,డివిజన్ స్థాయిలోనూ, ఆపై జిల్లాస్థాయిలోనూ నెలపొడవునా కొనసాగే విధంగా,యోగాలో ప్రత్యేకశిక్షణతో పాటు,

>>6



సోమవారం లేపాక్షి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

# లేపాక్షి ఛైర్మన్‌గా డాక్టర్ పసుపులేటి బాధ్యతలు

## హస్తకళల అభివృద్ధి పవన్ కల్యాణ్ అకాంక్ష అన్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ, జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) ఛైర్మన్‌గా తిరుపతి జనసేన నేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ లేపాక్షి కేంద్ర కార్యాలయంలో కుటుంబ సభ్యులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్యల సమక్షంలో సందడిగా ఈ కార్యక్రమం జరిగింది. సంస్థ ఎండి విశ్వ మనోహరన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహింపచేసి సంస్థ గురించి నూతన ఛైర్మన్‌కు వివరించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ హస్తకళల పట్ల ఎంతో మక్కువ కలిగిన తమ అధినేత పవన్ కల్యాణ్ తనకు ఈ అవకాశం కల్పించటం తన భాధ్యతలను పెంచిందన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పూర్తితో హస్తకళాకారుల ఉన్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. లేపాక్షి ప్రదర్శన శాలలను విస్తరింపచేసి విక్రయాలు పెరిగేలా ప్రయత్నిస్తామన్నారు. కనుమరుగవుతున్న కళలకు జీవం పోసేలా ఆసక్తి కలిగిన యువతకు ప్రత్యేక శిక్షణలు ఏర్పాటు చేసి వారిని కళాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హరి ప్రసాద్ తెలిపారు. లేపాక్షి ఉన్నతికి, ఆర్ధిక పురోగమనానికి తనకున్న రెండు సంవత్సరాల కాలాన్ని సద్వినియోగం చేసుకుంటానని పసుపులేటి పేర్కొన్నారు.

# రూ.3673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేషవ్ టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు

## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**సచివాలయం,జూన్ 2,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి ఎల్-1 టెండర్లు ఖరారు చేస్తూ సీఆర్డిఏ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.రూ.882కోట్లతో నిర్మించే జిఎడి టవర్ నిర్మాణాన్ని ఎన్‌సిసి, రూ.1487కోట్లతోనిర్మించే హెచ్ఓడి టవర్ 1 అండ్ 2 నిర్మాణాన్ని షాపూర్జి అండ్ పల్లోంజి మరియు రూ.1304కోట్లతో నిర్మించే హెచ్ఓడి టవర్ 3అండ్ 4 నిర్మాణాన్ని ఎల్అండ్‌టి కంపెనీలు దక్కించుకున్నాయని త్వరలో నిర్మాణ పనులనుకూడా ప్రారంభిస్తాయని ఆయన తెలిపారు.సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 48వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని,ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు.

# తెలుగు విద్యార్థుల హవా

>> డియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఐఐటి ఢిల్లీ జోన్‌కి చెందిన రజత్ గుప్తా మొదటి ర్యాంక్ సాధించాడు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాలను ఐఐటి కాన్పూర్ సోమవారం విడుదల చేసింది. జెఇఇ అడ్వాన్స్‌డ్‌కి దేశంలో 1,87,223 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,80,422 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 54,378 మంది అర్హత సాధించారు. 1,43,810 మంది బాలురు అడ్వాన్స్‌డ్‌కి దరఖాస్తు చేసుకోగా వారిలో 1,39,085 మంది పరీక్షకు హాజరైతే అందులో 44,974 మంది అర్హత సాధించారు. బాలికల్లో 43,413 మంది బాలికలు పరీక్షకు దరఖాస్తు చేసుకుంటే అందులో 41,337 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 9404 మంది అర్హత సాధించారు.

**ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థుల సత్తా..**

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థులు సత్తాచాటారు. కేటగిరీ వారి ర్యాంకుల్లో ఇడబ్ల్యూఎస్ ఆలిండియా టాపర్‌గా వంగాల అజయ్‌రెడ్డి, ఓబీసీ-ఎన్‌సీఎల్ ఆలిండియా టాపర్‌గా ధర్మాన జ్ఞాన రుత్విక్ సాయి నిలిచారు. ఐఐటి ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా 332 మార్కులతో ఆలిండియా టాపర్‌గా నిలిచాడు. ఐఐటి ఖరగ్‌పూర్ జోన్ విద్యార్థి దేవదత్ మాజ్హి 312 మార్కులతో ఆలిండియా మహిళా టాపర్‌గా నిలిచాడు. ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థి అర్నవ్ సింగ్ 319 మార్కులతో ఆలిండియా 9వ ర్యాంకుతో పాటు హైదరాబాద్ జోన్ టాపర్‌గా నిలిచాడు. ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థి వడ్లమూడి లోకేష్ 317 మార్కులలో ఆలిండియా 10వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అనిరుద్‌రెడ్డి ఆలిండియా 20వ ర్యాంక్‌ను, కే రసజ్ఞ హైదరాబాద్ జోన్ మహిళా టాపర్‌తోపాటు, ఆలిండియా 78వ ర్యాంకును సొంతం చేసుకుంది.

ఐఐటి హైదరాబాద్ జోన్ నుంచి రికార్డుస్థాయిలో విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. మొత్తం ఏడు జోన్లు ఉండగా, హైదరాబాద్ జోన్ నుంచి ఈ సారి రికార్డుస్థాయిలో 12,946 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఐఐటి హైదరాబాద్ జోన్ పరిధిలో తెలంగాణ, ఎపి, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలున్నాయి. అడ్వాన్స్‌డ్‌లో టాప్ 10, టాప్ 100లోను తెలుగు విద్యార్థులు సత్తాచాటారు. మిగతా జోన్లతో పోల్చితే మన దగ్గరి నుంచే టాప్ 500లో అత్యధికులు నిలిచారు. టాప్ 10లో ఐఐటి హైదరాబాద్ జోన్ నుంచి ఇద్దరు విద్యార్థులున్నారు. టాప్ 100లో 23 మంది, టాప్ 200లో 57 మంది ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థులున్నారు. టాప్ 300లో 78 మంది, టాప్ 400లో 116, టాప్ 500లో 136 మంది ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థులున్నారు.

జోన్ల వారీగా క్వాలిఫై అయినవారి వివరాలను పరిశీలిస్తే.. ఐఐటి హైదరాబాద్ జోన్ 12,946మంది, ఐఐటి ఢిల్లీ 11,370 మంది, ఐఐటి బాంబే 11,226 మంది, ఐఐటి రూర్కి 5,454 మంది, ఐఐటి ఖరగ్‌పూర్ 5,353 మంది, ఐఐటిత కాన్పూర్ 5,295 మంది, ఐఐటి గుహవాటి 2,743 మంది ఉన్నారు.

**నేటి నుంచి జోసా కౌన్సెలింగ్..**

ఐఐటిలు, ఎన్ఐటిల్లోని సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ నేటి(మంగళవారం) నుంచి ప్రారంభంకానుంది. మొత్తం 6 విడతల్లో సీట్లను భర్తీచేస్తారు. మంగళవారం నుంచే మొదటి విడుద ఆప్షన్లు ఎంచుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 14న మొదటి రౌండ్, 21న రెండో రౌండ్, 28న మూడో రౌండ్, జూలై 4న నాలుగో రౌండ్, జూలై 10న ఐదో రౌండ్ చివరిగా జూలై 16న ఫైనల్ రౌండ్ సీట్లను కేటాయిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఐఐటీల్లో 17,740 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్ ఎన్ఐటీల్లో 24,229, ట్రిపుల్ ఐటీల్లో 8,546, గవర్నమెంట్ ఫండెండ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో 9,402 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**ఆలిండియా టాప్-10 ర్యాంకర్ల వివరాలు..**

రజిత్ గుప్తా 332 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించగా, 332 మార్కులతో సాక్షం జిందాల్ 2వ ర్యాంక్‌ను, 330 మార్కులతో మజీద్ ముజాహిద్ హుస్సేన్ 3వ ర్యాంక్, 327 మార్కులతో పార్త్ మందర్ వార్తక్ 4వ ర్యాంక్, 324 మార్కులతో ఉజ్వల్ కేసరి 5వ ర్యాంక్, 321 మార్కులతో అక్షత్ కుమార్ చౌరాసియా 6వ ర్యాంక్, 321 మార్కులతో సాహిల్ ముఖేష్ దీనివీ 7వ ర్యాంక్, 319 మార్కులతో దేవేష్ పంకజ్ భయ్యా 8వ ర్యాంక్, 319 మార్కులతో అర్ణవ్ సింగ్ 9వ ర్యాంక్, 317 మార్కులతో వడ్లమూడి లోకేష్ 10వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు.

# కొల్లేరును రక్షించుకుందాం

>> శాల నుంచి తరలివచ్చే విదేశీ పక్షులకు రక్షణ కల్పించాలన్నారు. వీటితో ఇతర పక్షులను ఆకర్షించే దిశలో చర్యలుండాలన్నారు అని సిఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

**జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్**

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రాన్ని హరితాంధ్రగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మనం ఎన్నో పర్యావరణ ఉద్యమాలు చేసామన్నారు.మొక్కల పెంపకానికి,వనాలను తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకున్నామన్నారు.గత ప్రభుత్వం అన్నింటిని విధ్వంసం చేసింది. మళ్లీ మన రాష్ట్రమయం చేద్దామన్నారు. రాష్ట్రంలో పచ్చదనంపై సచివాలయంలో సిఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సిఆర్‌డిఎ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ప్లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనంపెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు.

# 'యోగా'కు మహర్దశ

>> భిన్న రకాల ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ స్థాయిల్లో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యేవిధంగా తగు కృషి చేస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ అంశమై ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో తాజాగా వాటి వివరాలు పంచుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో 'యోగాంధ్ర కార్యక్రమాలను వివిధ స్థాయిల్లో ప్రభుత్వ శాఖాలన్నీ సమన్వయంతో నిర్వహిస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు1 కోటీ 68లక్షల మంది, యోగా శిక్షణ పట్ల ఆసక్తి కనబరుస్తూ తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. వివిధ స్థాయుల్లో శిక్షణ ఇచ్చేందుకు 1లక్షా 40వేల మంది యోగా నిపుణులు నియమితులయ్యారని, వారు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చేరుకొని నమోద చేసుకున్న ఔత్సాహికులకు యోగాలో పూర్తి శిక్షణ ఇస్తారని కృష్ణబాబు తెలిపారు. అన్నీ విభాగాల్లో నైపుణ్య సర్టిఫికెట్లు శిక్షకులకు అందిస్తామన్నారు. యోగా పట్ల మరింత అవగాహన కల్పించేందుకు గాను 26 జిల్లాల్లో 26 థీములతో విభిన్న ప్రచార కార్యక్రమాలు 26 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి చేరి.. విజేతలుగా నిలిచి వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి విశాఖ సభకు ఆహ్వానిస్తుందని, విజేతలైన వారందరిని ప్రధాని నరేంద్ర మోడీతో ముఖాముఖి భేటీ అయ్యే అరుదైన అవకాశం కల్పిస్తుందన్నారు. యోగాంధ్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా జూన్ 21న విశాఖ ఆర్.కే.బీచ్ మొదలుకొని భీమిలి బీచ్ వరకు సామూహిక 'యోగ్గా ప్రదర్శన ఉంటుందని, 2.50లక్షల మందితో పెద్దఎత్తున నిర్వహించనున్న ఈ కార్యక్రమం అంతర్జాతీయ రికార్డు కానుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ అపూర్వ అవకాశాన్ని వినియోగించుకొని సంపూర్ణ ఆయురారోగ్యాల లబ్ధి పొందాలని కృష్ణబాబు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

>> పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నారని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ,ఆ అనుభవం ఈ ఏడాదిగా రాష్ట్రానికి ఏమిచ్చింది?కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు...ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది.ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడేలేదు.మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వ హణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్,మోస్పి గణాంకాలే చెబుతున్నాయి'అంటూ ఒక పోస్ట్ చేశారాయన.

## కలిపి చేసుకుందాం

>> ట్టండి అని పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా నిర్దేశించారు. జూన్4న మహోత్సవాలు జరగాలన్నారు. రాక్షస పాలన,విధ్వంసక పాలన అంతమై మనం అధికారంలోకి వచ్చామన్నారు.ఏడాదిలో సిఎం చంద్రబాబు నేతృత్వంలో అద్భుతాలు చేసి చూపించామన్నారు

## నీట్ పిజి-2025 పరీక్ష వాయిదా

### 15న జరపడంలేదన్న ఎన్ఇబి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దేశ వ్యాప్తంగా ఈ నెల 15న జరగాల్సిన నీట్ పిజి-2025 పరీక్షను వాయిదా వేస్తున్నట్టు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ప్రకటించింది. నీట్ పిజి-2025 నిర్వహణకు సంబంధించి భారత సుప్రీంకోర్టు డబ్ల్యూపి నంబర్ 456/2025 పిటిషన్ విచారణ సందర్భంగా ఇచ్చిన తీర్పు మేరకు ఈ నెల 15న నిర్వహించాల్సిన నీట్ పిజి-2025 పరీక్షను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు పరీక్షను రెండు సెషన్‌లలో కాకుండా ఒకే సెషన్‌లో నిర్వహించాల్సి ఉన్నందున ఏర్పాట్లు చేయాల్సిన ఉన్నందున ఈ నెల 15న నిర్వహించాల్సిన పరీక్షను వాయిదా వేస్తున్నట్టు ఎన్ఇబి ప్రకటించింది. నీట్ పిజి-2025 పరీక్షను ఒకే షిఫ్ట్‌లో నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శకత కొనసాగించ బడుతుందని, సురక్షితమైన కేంద్రాలను గుర్తించనున్నట్టు తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను నిర్వహించాల్సి వస్తే ఎక్కువ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని.. అందుకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో పరీక్షను వాయిదా వేశామని.. తదుపరి పరీక్షను ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని ఎన్ఇబి ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 03-06-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
అష్టమి రా.10.00
పూర్వఫల్గుణి రా.1.01
వర్జ్యం ఉ.8.59-10.46
దు.ఉ.8.12-9.04, 2) 11.52-12.44
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలుపొందుతారు. ప్రముఖులతో పరిచయాలు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కోపతాపాలకు దూరంగావుండండి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం:** స్థిరాస్తి వివాదాలు, సోదరుల సాయంతో పరిష్కారించు కొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**తుల :** ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉంటుంది. వనులలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** నూతన వస్తు, వస్త్రాలు, విలువైన ఆభరణాలు కొనుగోలుచేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**కుంభం:** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనాల కొనుగోలు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్తు, వస్త్రాల కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

# సిఎం చంద్రబాబుతో డిజిపి హరీష్ గుప్తా భేటీ

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని డిజిపి హరీష్ కుమార్ గుప్తా. మర్యాదపూర్వకంగా కలిసారు.ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా వ్యవహరించారు. ఇటీవలే ఆయనను ప్రభుత్వం పూర్తి స్థాయి డిజిపిగా నియమించింది. డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా సిఎంను ఉండవల్లి నివాసంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా డిజిపికి సిఎం శుభాకాంక్షలు తెలిపారు. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికంశాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనకు సూచించారు.కీలకంగా విమెన్ అగినేస్ట్ క్రైమ్ నియంత్రణ,శక్తియాప్ వినియోగంపై స్త్రీలకు అవగాహన కల్పించడం చేయాలన్నారు.సీసీ కెమెరా వినియోగం,డ్రోన్ టెక్నాలాజీని ఉపయోగించుకోవాలన్నారు.

# ఉద్యోగుల సాధారణ బదలీల గడువు 9వ తేదీ వరకు పొడిగింపు


**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉద్యోగుల బదలీలపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సాధారణ బదలీల గడువు జూన్ 9వ తేదీ వరకు పొడిగించింది. ఉద్యోగుల బదలీలపై మే15వ తేదీన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. మే 16వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు ఏపీలో ఉద్యోగుల బదలీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఆయా శాఖల బదలీల్లో అర్హతలపై ఇప్పటికే మార్గదర్శకాలను ఎపి ప్రభుత్వం జారీ చేసిన విషయం తెలిసిందే. మరో ఏడు రోజుల పాటు బదలీలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. బదలీల గడువును పెంచాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే ఉద్యోగ సంఘాల నేతలు అభ్యర్థించారు.ఒకే చోట ఐదేళ్ల పూర్తి అయిన ఏపీ ఉద్యోగులను ఖచ్చితంగా బదలీ చేయాలని ఆదేశించింది.

పదోన్నతి పొంది ఒకే ప్రాంతంలో ఐదేళ్ల పూర్తి చేసిన వారిని బదలీ చేయనుంది.ఐదేళ్లలోపు సర్వీసు ఉన్న ఉద్యోగులకు వ్యక్తిగత విన్నపం మేరకు బదలీలపై ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. వచ్చే ఏడాది మే 31వ తేదీలోపు రిటైర్‌మెంట్ అయ్యే ఉద్యోగులకు బదలీ నుంచి మినహాయింపు ఇచ్చింది.అంధులైన ఉద్యోగులకు బదలీల్లో ఎపి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించింది.మానసిక రుగ్మత ఉన్న పిల్లల తల్లిదండ్రులకు వినతి మేరకు బదలీల్లో ప్రాధాన్యం ఇచ్చింది. ట్రైబల్ ఏరియాలో రెండేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులకు బదలీల్లో ప్రాధాన్యం కల్పించింది. మెడికల్ గ్రౌండ్‌లో భాగంగా ఉద్యోగుల వినతి మేరకు బదిలీ చేయనుంది. వితంతు ఉద్యోగుల వినతి మేరకు బదలీల్లో ప్రాధాన్యం ఇచ్చింది.స్పౌజ్ ఉద్యోగులకు బదిలీల్లో ఒకే చోట లేదా దగ్గరి ప్రాంతాల్లో బదిలీ చేసేలా ప్రాధాన్యం కల్పించింది.

# జెఇఇ అడ్వాన్స్డ్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల ప్రభంజనం

## జాతీయస్థాయిలో 2 వ ర్యాంకు సాధించిన ప్రణీత్

## తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు




ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ నున్న తిరుమలరావు తదితరులు


**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జూన్ 2 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షా ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించి జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.వివిధ కేటగిరీలలో జాతీయస్థాయిలో తమవిద్యార్థులు కే.ప్రణీత్ రెండవ ర్యాంకు, కె.యశ్వంత్ సాత్విక్ ఎనిమిదవ ర్యాంకు,ఇ.వర్షిత్ 12వ ర్యాంకు,యమ్. సుమంత్ దొర 38వ ర్యాంకు,మజ్జి పురుషోత్తమ రావు 39వ ర్యాంకు, కె అభినవ్ 42వ ర్యాంకు, జి సుజోష్ రాజ 43వ ర్యాంకు,జి అ ఖిల్ సాయి 45వ ర్యాంకు, తుమాటి పూజిత అఖిల్ రాజ్ కుమార్ 85వ ర్యాంకు,ఆర్ చరణ్ తేజ 86వ ర్యాంకు,కప్పల వెంకట రామ వినీష్ 127వ ర్యాంకు,పాతపాటి వెంకట వివేక్ వర్మ 132వ ర్యాంకు, ముప్వల లిఖిత 137వర్యాంకు సాధించారని తిరుమలరావు తెలిపారు వీరితో పాటుగా 165,174,193,195,226,231,238,243,245,246,270,272,275,276.. ర్యాంకులు సాధించారన్నారు. వెయ్యిలోపు 99 మంది, 3000 లోపు 272 మంది,5000 లోపు 452 మంది,10000 లోపు 641 మంది ర్యాంకులు సాధించారని 400 మంది పైగా విద్యార్థులు ఐఐటిలో సీట్లు సాధించగలరని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ నున్న తిరుమల రావు, అకాడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# భారత్-పరాగ్వే ఉమ్మడిపోరు

>> కున్నారు. దక్షిణ అమెరికా దేశం అయిన పరాగ్వే దేశ అధ్యక్షుడి హోదాలో రెండోపర్యటన కాగా పెనా మొదటిసారి భారత్‌లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. లాటిన్ అమెరికన్ ప్రాంతంలో భారతదేశానికి పరాగ్వే ఒక ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి అని ఆటోమొబైల్ మరియు ఫార్మాస్యూటికల్స్ రంగాలలోని అనేక భారతీయ కంపెనీలు పరాగ్వేలో తమ ఉనికిని కలిగి ఉన్నాయని మోడీ గుర్తుచేసారు. డిజిటల్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, శక్తి, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ, రైల్వేలు, అంతరిక్షం మరియు మొత్తం ఆర్థిక భాగస్వామ్యం వంటి రంగాలలో సహకారానికి కొత్త అవకాశాలను మేము చూస్తున్నామని మోడీ అన్నారు. దక్షిణ అమెరికా వాణిజ్య కూటమి మెర్కోసూర్‌తో న్యూఢిల్లీ యొక్క ప్రాధాన్యత వాణిజ్య ఒప్పందాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ మరింత విస్తరించడానికి మనం కలిసి పని చేయవచ్చని ఆయన అన్నారు. మెర్కోసూర్ లేదా కామన్ మార్కెట్ ఆఫ్ ది సౌత్ అనేది అర్జెంటీనా, బ్రెజిల్, పరాగ్వే మరియు ఉరుగ్వేలతో కూడిన వాణిజ్య కూటమి. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మార్గాలపై కూడా ఇద్దరు నాయకులు చర్చించారు.భారతదేశం మరియు పరాగ్వే ఉగ్రవాదంపై పోరాటంలో ఐక్యంగా ఉన్నాయి. సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఉమ్మడి సవాళ్లకు వ్యతిరేకంగా పోరాడటానికి సహకారం అపారమైన అవకాశం ఉందిచి" అని మోడీ అన్నారు. పరాగ్వేను గ్లోబల్ సౌత్‌లో అంతర్భాగంగా ప్రధాని అభివర్ణించారు. భారతదేశం మరియు పరాగ్వే 1961 సెప్టెంబర్ 13న దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్నాయి, రెండు దేశాల మధ్య వెచ్చని మరియు స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుకున్నాయి. అప్పటి నుండి రెండు దేశాలు వాణిజ్యం, వ్యవసాయం, ఆరోగ్యం, ఔషధాలు మరియు సమాచార సాంకేతికతతో సహా వివిధ రంగాలలో సహకారాన్ని అభివృద్ధి చేసుకున్నాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, ఐక్యరాజ్యసమితి సంస్కరణలు, వాతావరణ మార్పు, పునరుత్పాదక ఇంధనం మరియు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం వంటి వివిధ అంతర్జాతీయ అంశాలపై రెండు దేశాలు ఉమ్మడి అభిప్రాయాలను పంచుకుంటాయి.

# కాలువల్లో జలరవాణా

>> కోశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రాష్ట్రంలో జల రవాణాతో కూడిన టూరిజంను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు..రాష్ట్రంలోని విశాలమైన తీర, నదీ పరివాహక ప్రాంతాలను వినియోగించుకుని పలు రూట్లలో టూరిజం,ఇన్ ల్యాండ్ వాటర్ వేస్‌లను అభివృద్ధి చేయనున్నాము. పిపిపి మోడల్‌లో ద్వారా జల రవాణా ట్రాన్స్ పోర్టు వ్యవస్థను మరింత సమర్థవంతంగా పనిచేసేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులును ఆకర్షించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నాము...రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జల రవాణా మార్గాలను మూడింతలు పెంచేలా చర్యలు చేపట్టి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం..విజయవాడ ప్రకాశం బ్యారేజీ ఎగువ నుంచి రాజధాని అమరావతి వరకు జల రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తాం.రవాణా ద్వారా పలు మార్గాల్లో బొగ్గు, సిమెంట్, రవాణాను చేపడతాం.జల రవాణా మార్గాల ద్వారా ఎగుమతి దిగుమతులను అత్యంత తక్కువ వ్యయంతో చేపట్టే వేసులుబాటు ఉంటుంది.జల రవాణా మార్గాలు పర్యావరణానికి అత్యంత అనుకూలంగా ఉంటాయి.జల రవాణా మార్గాల ద్వారా ఎగుమతులు దిగుమతులు పెరిగితే తద్వారా రోడ్ రైల్ మార్గాల్లో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందన్నారు. బోట్ మారథాన్ పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులతో మంత్రి గ్రూప్ ఫోటో దిగదారు.



## 'జనసేన'కు జన్మ.. నాకు పునర్జన్మ ఇచ్చిన నేల తెలంగాణ : పవన్‌కళ్యాణ్

**విజయవాడ,జూన్ 2,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్సలో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల...నాకు పునర్జన్మను ఇచ్చిన నేల...నాలో ఉద్యమ సూర్తిని నింపిన నేల...నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ.మూడునక్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు,యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకొని 12వ వసంతం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో దూసుకు వెళ్ళాలని,ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నాను అని పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.

## రికార్డుస్థాయిలో కోటిమంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

### - మే నెల 31న 95వేలమంది శ్రీవారి దర్శనం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కొనసాగుతున్న వేసవిసెలవుల రద్దీ...వారాంతంతో గత శనివారం ఒక్కరోజే 95,080మంది భక్తులకు టిటిడి అధికారులు సంతృప్తికరంగా శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనభాగ్యం కల్పించడం రికార్డుగా నమోదైంది. దాదాపు దశాబ్దకాలం తరువాత ఈ రికార్డును అధిగమించడం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వయం పర్యవేక్షణ, టిటిడి ఉద్యోగులు అవిశ్రాంత అహర్నిశలు సేవలందించడంతోనే సులభమైంది. గతరెండువారాలుగా గురువారం, శుక్రవారాల్లో కూడా అత్యధికంగా మేనెల 22వతేదీ 72,579మంది, 23న 74,374మంది, 25న 91,538మంది భక్తులు, 29న 71,721మంది, 30న 95,080మంది భక్తులకు దర్శనం కల్పించడంతో టిటిడి ఉద్యోగుల నిబద్ధత సేవలు నిదర్శనంగా మారాయి. గత ఏడాది 2024 మేనెలతో పోల్చితే ఈ ఏడాది మేనెలలో 55,759మంది అధికంగా భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. గత ఏడాది మేనెలలోనే 23,23,493మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా ఈ ఏడాది మేనెలలో 23,79, 252 మంది భక్తులు సాఫీగా ఇష్టదైవమ్ దర్శనం చేసుకున్నారు. ఆలయంలోపల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒలు ఎస్వీవి రామ్‌కుమార్, సురేంద్ర ,శ్రీవారిసేవకులు ప్రశాంతంగా భక్తులను మహాలఘులోనే మూడుక్షణాలు పాటు వెంకన్నను దర్శించుకునేలా చూశారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంతోబాటు ఇతరత్రా అన్నప్రసాద కౌంటర్లన్నీ కలిపి అన్నప్రసాదం వితరణలో కూడా ఈ ఏడాది మేనెల నూతన రికార్డు నమోదైంది. 2024మేనెలలో 71లక్షలమందికి అన్నప్రసాదాలు వితరణ జరిగితే, ఈ ఏడాది మేనెలలో 1.33కోట్ల మందికి అన్నప్రసాదం వితరణ చేయడం రికార్డుసృష్టించింది. ఈ స్థాయిలో అన్నప్రసాదాల వితరణ నమోదు కావడం తొలిసారి విశేషంగా టిటిడి వర్గాలు తెలిపాయి. ఆపదమొక్కులవాడు,అనాథరక్షకుడు తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పణ, కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయం కూడా 106కోట్ల రూపాయలుపైగానే దాటింది. లడ్డూప్రసాదాల విక్రయాలు కూడా గత ఏడాదికంటే అధికంగానే కోటిపైగా లడ్డూలు అమ్మకాలు నమోదైంది. గత ఏడాది కాలంలో తిరుమలలో అన్నప్రసాదాల నాణ్యత, రుచి మెరుగుపడింది. అన్నప్రసాదం మెనూలో ఇప్పటికే అదనంగా మసాల వడను భక్తులకు వడ్డిస్తున్నారు. -ఒకరోజు అన్నప్రసాద వితరణ రూ.44లక్షలు ఇదిలా ఉండగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళ రుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదాలు కూడా రోజురోజుకూ భక్తులను విశేషంగా సంతోష పరుస్తోంది. సాధారణరోజుల్లో లక్షమంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండగా, వారాంతం, రద్దీ రోజుల్లో 1.30లక్షలమంది వరకు భక్తులు స్వీకరిస్తున్నారు.

## గొడ్డలి పోటు దినం ఎప్పుడు చేస్తారో చెప్పండి :ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** గొడ్డలిపోటు దినం.సొంత చెల్లిని,తల్లిని గెంటేసిన దినం. అమ్మ మీద కేసు పెట్టిన దినం వంటివి ఎప్పుడు చేస్తారో ప్రజలకు వైకాంగ్రెస్‌పార్టీ నాయకులు చెప్పాలని ఎంఎల్‌సి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ డిమాండ్ చేశారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ నేతకు పిచ్చి ముదురుతుందన్నారు. ప్రజల విశ్వాసం మళ్ళీ పొందే అవకాశం ఆయనకు లేదన్నారు.అందుకు సంధి ప్రేలాపనలు చేస్తున్నారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ నాయకుల దౌర్జన్యాలు, కుంభకోణాలు, విధ్వంసకర కార్యకలాపాలతో విసిగిపోయిన ప్రజలు ఆ నరకాసుర పాలన నుంచి విముక్తి కోసం ఓట్లు చేవేసి తీర్పు ఇచ్చిన రోజైన జూన్ 4ను వెన్నుపోటు దినంగా ప్రకటించమేంటని నిలదీశారు. వైకాపా హయాంలో జరిగిన కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి,జనహితంగా సాగుతున్న కూటమి పాలనను చూసి ఓర్చుకోలేక జగన్ ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా సరే...వైకాంగ్రెస్ పార్టీఅధినేత జగన్‌మోహనరెడ్డికి,ఆ పార్టీ నేతలకు బుద్ధి రావట్లేదని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మద్య నిషేధమనే బూటకపు హామీతో అధికారం లోకి వచ్చిన కల్తీ మద్యంతో 30 వేల మంది అక్క చెల్లెమ్మలకు పసుపుకుంకాలు దూరం చేసి వెను న్నపోటు పొడిచింది మీరు కాదా?సీపీఎస్ రద్దు చేస్తామనే హామీకి తూట్లు పొడిచి ఉద్యోగులకు వెన్నుపోటు పొడిచింది మీరు కాదా? అని జగన్‌ను గ్రీష్మ ప్రశ్నించారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కు లోకేష్ అభినందన



**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ వ్యాప్తంగా చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ప్రారంభమైంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా చౌకధరల దుకాణాల ద్వారా పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. "ఎక్స్" వేదికగా లోకేష్ నాదెండ్లను ప్రశంసించారు. ఇది పురోగమన విధానమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలనే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనం అన్నారు. గత ప్రభుత్వంలో తొలిరోజు సగటున 11 లక్షల మంది రేషన్ తీసుకోగా.. నిన్న ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 18.87 లక్షల కుటుంబాలు రేషన్ అందుకున్నాయని తెలిపారు. ఎప్పుడు వస్తుందో తెలియని రేషన్ వాహనాల కంటే షాపుల వద్దకు వెళ్లడమే ప్రజలు సౌకర్యంగా భావిస్తున్నారనేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఇక పనులు మానుకుని రేషన్ వాహనాల కోసం పడిగాపులు కాయాల్సిన పనిలేదన్నారు. 15 రోజుల వరకు చౌకధరల దుకాణాల్లో రేషన్ పొందవచ్చని చెప్పారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే రేషన్ అందిస్తామన్నారు.

భవిష్యత్ లోనూ ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు.పౌర సరఫరా విధానంలో నాదెండ్ల వ్యూహాత్మకంగా వ్యవహరిస్తు న్నారన్నారు.

## తప్పు చేసిన వారికి కులం, మతం ఏమిటి?

### హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,జూన్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. తెనాలిలో రౌడీ షీటర్లపై పోలీసులు ఓపెన్ ట్రీట్ మెంట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు. శాంతి భద్రతలను కంట్రోల్ చేయాల్సింది పోలీసులేనని తెలిపారు. తప్పు చేసిన వారికి కులం ఏంటి, మతం ఏంటని ప్రశ్నించారు. పోలీసులపై దాడి చేసే వారికి కూడా రాజకీయ రంగు పులమటం ఏంటని నిలదీశారు. గత జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే రెక్కలు విరిచి కొట్టారని హోంమంత్రి వంగలపూడి అనిత. మండిపడ్డారు విజయవాడలో నూతనంగా నిర్మించిన సత్యనారాయణపురం పోలీస్టేషన్‌ను హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. మోడల్ పోలీస్టేషన్‌గా సత్యనారాయణపురం పోలీస్టేషన్‌కు రికార్డు ఉందని ఉద్ఘాటించారు. ఇక్కడ కార్పొరేట్ ఆఫీస్‌కు వచ్చిన అనుభూతి కలిగిందని తెలిపారు. 320 గజాల స్థలంలో రూ. 2 కోట్లతో నిర్మాణం చేశామని అన్నారు. ఏపీలో జిమ్ ఉన్న తొలి పోలీస్టేషన్ ఇదేనని చెప్పారు. మహిళలు, పిల్లలకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణం చేశామని వెల్లడించారు. సత్యనారాయణపురం పోలీస్టేషన్ పరిధిలో రెండువందల కెమెరాలు పెట్టామని తెలిపారు. రౌడీ షీటర్ల కదలికల పై దృష్టి పెట్టి వారి ఫేస్ రికగ్నైజ్ పెట్టామని వివరించారు. సీపీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్థులను అరెస్టు చేస్తున్నారని తెలిపారు.



సత్యనారాయణ పురం పోలీస్‌స్టేషన్ ప్రారంభం సందర్భంగా శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన హోంమంత్రి అనిత

## టిటిడి సేవలపై వైసిపి కుట్రచేస్తోంది

### - బోర్డు సభ్యులు భానుప్రకాశ్, నరేశ్

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుడు... ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం వస్తున్న భక్తులకు ఏడాది కాలంలో ఎన్నో మెరుగైన సౌకర్యాలు కల్పన జరిగిందని, స్వామివారి దర్శనంలో మార్పులుచేసి సామాన్యభక్తులు సంతోషంగా శ్రీవారిని దర్శించుకునే వెసలుబాటు కల్పించామని టిటిడి బోర్డుసభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, నరేశ్ తెలిపారు. అయితే కొందరు వైసిపి నాయకులు దురుద్దేశ్యంతో పనిగట్టుకుని ఆలయ వ్యవహారాలను నిర్వహించే టిటిడి ప్రతిష్టను దెబ్బతీసే విదంగా వ్యవహరిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మూడురోజుల క్రిందట కాకినాడకు చెందిన వైసిపి నేత అచ్చారావు ఆయన అనుచరులు కొందరు టిటిడికి వ్యతిరేకంగా, ఇఒ,ఛైర్మన్‌లపై వ్యతిరేకంగా నినాదలు చేసి వివాదం చేయడం బాధాకరమన్నారు. అన్ని రకాలుగా సామాన్యభక్తులకు సౌకర్యాలు మెరుగుపరచి, స్వామివారి దర్శనాలు సులభం చేయడం జరిగిందన్నారు.క్యూలైన్లలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అయితే వైసిపి నేతలు వారి అనుచరులు 2024 ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు, వ్యతిరేకంగా టిటిడి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారన్నారు. దీనివెనుక ఉన్న వైసిపి నేతలు, వారి అనుచరులు, టిటిడి ఉద్యోగులు ఉన్నా విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిజిపికి రాసిన లేఖను సోమవారం తిరుమల పోలీసులకు అందజేశారు. గతంలో టిటిడి గోశాలలో అవులు మరణించామని ఆరోపణలు చేసిన మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వైసిపి నాయకులు ఒక వ్యక్తితో అన్యమతానికి సంబంధించిన ప్రార్థనలు చేయించి ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేశారని భానుప్రకాశ్ ఆరోపించారు.

## ఔషధ మొక్కలపై అవగాహన కల్పిద్దాం

### - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జూన్2,పభాతవార్తప్రతినిధి:** ఔషధ మొక్కల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ అన్నారు మిద్దె తోటల్లో ఔషధ మొక్కలు పెంచేలా ప్రోత్సహించాలన్నారు.ఈ బృహత్తర కార్యక్రమంలో అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ముఖ్యమన్నారు..ఔషధ మొక్కలపై అవగాహన కల్పిద్దాం ప్రతి ఇంటికి ఆరోగ్య ఫలాలు అందించడంలో సమష్టిగా కృషిచేద్దామన్నారు. ఔషధ మొక్కల ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మిద్దె తోటల్లో ఔషధ మొక్కలు పెంచేలా ప్రోత్సహించాలని.. ఈ బృహత్తర కార్యక్రమంలో అధికారులతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ముఖ్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వన్ ఎర్త్‌వన్ లైఫ్ (టెర్రస్ గార్డెన్ గ్రూప్) సహకారంతో కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ధన్వంతరి వనాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అక్కల కర్ర, నల్ల ఉమ్మెత్త, నేపాలం, చిత్రమూలం, తాని తదితర ఔషధ గుణాలు కలిగిన 40 రకాల ఔషధ మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్వయంగా మొక్కనాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరంగా జీవించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సేంద్రియ పద్ధతిలో పంటలను పండించేలా ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో ఇప్పటికే ప్రకృతి వ్యవసాయంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉపయోగపడే ఔషధ మొక్కలపైనా అవగాహన కల్పించి, ఇంట్లోనే పెంచుకునేలా ప్రోత్సహించడంలో సమష్టి కృషి అవసరమన్నారు.



మొక్కలు నాటుతున్న ఎన్టీఆర్ డా. జి.లక్ష్మీశ

## కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలి

### - ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీకృష్ణబాబు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలను అప్రమత్తం చేయాలని వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అన్నారు. కొవిడ్ పరీక్షల సామర్థ్యాన్ని పెంచాలని సంబంధిత అధికారుల్ని ఆదేశించారు.ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ సర్వజనాసుపత్రులకు వస్తున్న వారికి నియమాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేయడానికి అవసరమయ్యే విటిఎం(వైరల్ ట్రాన్స్‌మిషన్ మీడియా) కిట్లు, ఆర్ ఎన్ఎ ఎక్స్ట్రాక్షన్ కిట్లు మరియు ఆర్‌టిపిసిఆర్ కిట్ల లభ్యతపై కృష్ణబాబు వాకబు చేశారు. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తిపై వెలగపూడిలోని ఏపి సచివాలయంలో ఆయన సోమవారం సమీక్షించారు. పరిస్థితిని బట్టి కొవిడ్ పరీక్షలు పెంచే దిశగా రోజుకు వెయ్యి మందికి పరీక్షలు చేసేందుకు తగు చర్యల్ని చేపట్టాలని కృష్ణబాబు ఆదేశించారు. పాత జీజీహెచ్ లలో రోజుకు 100 చొప్పున, కొత్త జీజీహెచ్ లలో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ మేరకు నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ జీజీహెచ్ లలో ఉన్న విఆర్‌డియల్ పరీక్షా శాలలు, ఆక్సిజన్ ప్లాంట్లను అవసరాల మేరకు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యల్ని తీసుకోవాలని కృష్ణబాబు సూచించారు. ఈ సమావేశంలో వివిధ రకాల పరీక్షా కిట్లు, పిపిఇ (పర్సనల్ ప్రొటక్షన్ ఎక్విప్‌మెంట్), మందులు, వెంటిలేటర్లు మరియు ఎన్95 మాస్కుల లభ్యతను సమీక్షించారు. ప్రస్తుతం 2 లక్షలకు పైగా అందుబాటులో ఉన్న పిపిఇ కిట్లు, 60 వేలకు పైగా అందుబాటులో ఉన్న విటిఎం కిట్లను అవసరాల మేరకు వివిధ జీజీహెచ్ లకు అందజేయాలని ఆయన సూచించారు. వివిధ రాష్ట్రాల్లో కొవిడ్ వ్యాప్తి, రోజువారీ పరీక్షల తీరును నిశితంగా గమనించాలని, రాష్ట్రంలో గత పది రోజులుగా బయటపడ్డ కొవిడ్ వైనాన్ని విశ్లేషించాలన్నారు.

## తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ కొలికపోగు నిర్మలఎన్నిక

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ కొలికపోగు నిర్మల ఎన్నికయ్యారు. ఆమెకు ఎక్స్ అఫిషియో సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మద్దతు తెలపడంతో ఆయన ఓటు సహా మొత్తం 11 ఓట్లు లభించాయి. వైసీపీ తరఫున 9 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. గత నెల రోజులుగా తీవ్ర ఉత్కంఠ నెలకొన్న తిరువూరు నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. గత నెల 19, 20 తేదీల్లో జరిగిన నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక వాయిదా పడింది. వైసీపీ చైర్మన్ అభ్యర్థి మోదుగు ప్రసాద్‌కు 9 ఓట్లు వచ్చాయి. దీంతో చైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి కొలికపోగు నిర్మల ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆర్డీవో మాధురి, అబ్సర్వర్ లక్ష్మీ నరసింహం ప్రకటించారు.రెండు సార్లు వాయిదా పడిన తిరువూరు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియను సోమవారం ఆర్డీవో మాధురి నిర్వహించారు. ఈ ఎన్నికలో తెలుగుదేశం బలపరిచిన తిరువూరు 1వ వార్డు కౌన్సిలర్ నిర్మల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 20 మంది సభ్యుల్లో 10 మంది టీడీపీకి మద్దతు తెలపగా.. ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఉన్న ఎమ్మెల్యే కూడా టీడీపీకి మద్దతు ఇచ్చారు. దీంతో నిర్మల ఎన్నిక అయ్యారు. అయితే ఈ ఛైర్‌పర్సన్ పదవిని వైసీపీ కైవసం చేసుకునేందుకు కుయక్తులు పన్నినా.. కుదరలేదు. ఎన్నిక జరగకుండా విజయవాడ నుంచి వచ్చిన దేవినేని అవినాష్, స్థానిక వైసీపీ నేతలు అడ్డుకున్నారు.

## రూ.లక్ష లంచం.. ఏసీబీకి చిక్కిన ఖజానా శాఖ ఉద్యోగులు



**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త** లంచం తీసుకుంటూ ఖజానా శాఖ ఉద్యోగులు అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు.. ఏసీబీ డిఎస్పి బివిఎస్ నాగేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, నరసింహాపురం గ్రామములో వున్న ప్రభుత్వగిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో (బాలురు), స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న యస్. పకీర్ దొరకు సంభందించిన గత 10 ఏళ్ళ ఇంక్రిమెంట్ బిల్లులను ప్రాసెస్ చేసి, అప్రూవ్ చేసినందుకు అలాగే పెండింగ్ లో వున్న మరో 2 నెలల ఇంక్రిమెంట్ బిల్లులను ప్రాసెస్ చేసి,అప్రూవ్ చేయుటకు గాను, అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు లో వున్న డివిజినల్ సబ్‌ట్రెజరీ ఆఫీసులో, సబ్‌ట్రెజరీ ఆఫీసర్‌గా పనిచేయుచున్న జి.డి. వంశీ కళ్యాణ్ రూ. లక్ష లంచంగా డిమాండు చేశారు. అయితే బాధిత ఉపాధ్యాయుడు యస్. పకీర్ దొర కు ఆ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక విశాఖపట్నం ఎ.సి.బి అధికారులకు సదరు అధికారి పై ఫిర్యాదు చేశారు.ఈ మేరకు అవినీతి నిరోధక (సవరణ) చట్టం, 2018 సెక్షన్ 7 క్రింద కేసుగా నమోదు చేశారు.అనంతరం ఏసీబీ డిఎస్పి బివిఎస్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలోని బృందం నిఘా వేసి సబ్‌ట్రెజరీ కార్యాలయంలో సోమవారం సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న యన్.వి.యం.యస్. శామ్యూల్ ద్వారా లంచం తీసుకొంటుండగా, వారివురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు. వారిని అరెస్టు చేసి విశాఖపట్నం లోని ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు.

## ఆగస్టు 14 లోపు బిటెక్ తొలి ఏడాది తరగతులు

### -ఎఐసిటిఇ అనుమతులకు తుది గడువు జూన్ 30

విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:కొత్త విద్యా సంవత్సరం(2025- 26)లో బిటెక్ ప్రథమ సంవత్సరం తరగతులు ఆగస్టు 14వ తేదీ నాటికి ప్రారంభించాలని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తాజాగా అకడమిక్ క్యాలెండర్ షెడ్యూల్‌ను ఖరారు చేసి విడుదల చేసింది. ఇంజనీరింగ్ కళాశాలలు ప్రతి ఏడు అనుమతుల కోసం ఏఐసీటీఈకి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుంటాయి. వాటికి జూన్ 30వ తేదీ నాటికి అనుమతులు ఇస్తామని ఏఐసీటీఈ స్పష్టం చేసింది. ఆయా వర్సిటీలు జులై 31వ తేదీ నాటికి కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఇవ్వాలని పేర్కొంది. బిటెక్‌లో చేరిన విద్యార్థులు తమ సీట్లు రద్దు చేసుకోవడానికి ఆగస్టు 11వ తేదీ తుది గడువని,
వారికి మొత్తం ఫీజు తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. ఈసెట్ రాసి...లేటరల్ ఎంట్రీ ద్వారా బిటెక్ రెండో సంవత్సరంలో చేరే పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రవేశాలను ఆగస్టు 14వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఏఐసీటీఈ స్పష్టం చేసింది.

## ఎఫ్‌సిఐ కమిటీ చైర్మన్‌గా ఎంపి లావు కృష్ణదేవరాయులు

**విజయవాడ, జూన్ 2,ప్రభాతవాం ప్రతినిధి:** ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సిఐ) కమిటీ ఏపీ చైర్మన్‌గా ఎంపీ లావు శ్రీకృష్ణదేవం ాయులును నియమిస్తూ కేంద్ర ప్రభుత ్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఎఫ్‌సిఐ కమిటీ ఏపీ చైర్మన్‌గా రాష్ట్రంలో పర్యటించి ధాన్యం సేకరణ,కొనుగోలు,ఇతర పంటల ఉత్పత్తులు,ఆహార పదార్థాల నాణ్యత సహా పలు అంశాలపై అధ్యయనం చేస్తారు. తనను ఎఫ్‌సిఐ ఏపీ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ప్రధాని మోడీకి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ధన్యవాదాలు తెలిపారు.

## ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూములిచ్చి సహకరించాలి : పి.డి.వికాస్ మర్మత్

### - రైతులకు సమాచారం ఇచ్చాకనే సర్వే .. ప్రభుత్వం మంచి పరిహారం ఇస్తుంది !

### - స్థానికులకు 75శాతం ఉద్యోగాలు.. మరిన్ని పరిశ్రమలు వస్తాయి !

**కుప్పం, జూన్ 2 ప్రభాతవార్త** కుప్పం ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు రైతులు భూములు ఇచ్చి సహకరించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. సోమవారం సా ్థనిక మండల కార్యాలయంలో కడ పి.డి.ని ఏఐటియుసి జిల్లా నేత ఓబుల్‌రాజు, ఎయిర్‌పోర్టు భూముల రైతులు కలిశారు. ఈసందర్భంగా ఓబుల్ రాజు మాట్లాడుతూ చిన్న చిన్న కమతాలు కలిగిన రైతులు, వ్యవసాయ కూలీల భూములు తీసుకుంటే వారికి ఇబ్బందులు వస్తాయని పి.డి.కి తెలిపారు. 2013భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని పేర్కొన్నారు. కొంతమంది రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకనే అధికారులు సర్వే చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన పి.డి. మాట్లాడుతూ 2018యాక్ట్ ప్రకారం తాము భూములను సేకరించనున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణ ప్రాంతంలో ఎకరా భూమి మార్కెట్ ధర 2.5-5లక్షల దాకా మాత్రమే ఉందన్నారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు ఎకరాకు 16లక్షల వంతున పరిహారం ఇచ్చేందుకు ఆదేశించారన్నారు. రైతులు ముందుకు వచ్చి భూములు ఇస్తే మంచి పరిహారం ప్రభుత్వం తరపున అందుతుందన్నారు. భూసేకరణ చేస్తే పరిహారం తగ్గే అవకాశం లేకపోలేదన్నారు. రైతులు కూడా సహకరించాలని కోరారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపడితే ఆ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు సైతం వస్తాయన్నారు. తద్వారా అక్కడే ఉన్న స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించేలా తాము చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మిస్తే ఆ ప్రాంతం కూడా బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులకు నోటీసులు ఇచ్చాకనే సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతరం ఏఐటియుసి జిల్లా నేత ఓబుల్‌రాజు పలువురు రైతులతో కలసి కడ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.
కాగా కుప్పంలో సుమారు 1200 ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం విదితమే. తొలివిడతలో దాదాపు 500 ఎకరాలు భూమిని సేకరించారు.
తొలివిడత 2019లోనే భూములిచ్చిన రైతులకు పరిహారం సైతం అప్పట్లోనే అందించారు. మరికొందరు రైతులకు మరో 18కోట్ల దాకా చెల్లించాల్సి ఉందని సమాచారం. ప్రస్తుతం మిగతా భూముల సేకరణకు అధికారులు చర్యలు చేపట్టారు.



ఎయిర్‌పోర్టు భూముల రైతులతో మాట్లాడుతున్న కడ పి.డి. వికాస్ మర్మత్

## విశాఖ నుంచి తిరుపతి, చర్లపల్లికి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,జూన్ 2,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్ ముగింపు నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ విశాఖపట్నం నుంచి తిరుపతి,చర్లపల్లిలకు ప్రత్యేక రైలుసర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 08547రైలు ఈ నెల 4నుంచి జూలై 30వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7గంటలకు విశాఖ నుంచి బయలుదేరి గురువారం ఉదయం 9.15గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08548ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 5 నుంచి జూలై 31వరకు ప్రతి గురువారం రాత్రి 9.50గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 11.30గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో దువ్వాడ,అనకాపల్లి, యలమంచిలి,అన్నవరం, సామర్ల కోట,రాజమండ్రి, నిడదవోలు, తణుకు,భీమవరం టౌన్, కైకలూరు,గుడివాడ,విజయవాడ, తెనాలి,చీరాల,ఒంగోలు, నెల్లూరు,గూడూరు,శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్‌లలో నిలుస్తాయి. అలాగే విశాఖ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 08579 రైలు ఈనెల 6నుంచి జూలై 25వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30గంటలకు విశాఖ నుంచి బయలుదేరి శనివారం ఉదయం 7గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి నుంచి విశాఖ వెళ్లే నెంబర్ 08580రైలు ఈ నెల 7నుంచి జూలై 26వరకు ప్రతి శనివారం సాయంత్రం 7గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం 11గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో దువ్వాడ, అనకావల్లి, యలమంచిలి, తుని, అన్నవరం,సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు,తాడేపల్లిగూడెం,ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి,పిడుగురాళ్ల,నడికూడి,మిర్యాలగూడ,నల్గొండ స్టేషన్లలో నిలుస్తాయి.



4న అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభం: ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుంది. అనంతపురం - బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ తాజాగా ఆమోదం తెలపడంతో ప్రయాణికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ రైలు సేవ ఆమోదం కోసం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది అని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఈ నూతన రైలు సేవను జూన్ 4, 2025 (బుధవారం) మధ్యాహ్నం 2.10 గంటలకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ రైలు అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుంది.

## ఉద్యోగ విరమణ చేసిన రైల్వే సిబ్బందికి బకాయిల చెల్లింపులు

**గుంతకల్లు రైల్వే,జూన్ 2,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్లో మే మాసంలో ఉద్యోగ విరమణ గావించిన సిబ్బందికి డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా బకాయిలను,కీలక పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని

సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన బకాయిల చెల్లింపుల కార్యక్రమంలో డివిజన్ పరిధిలో మే నెలలో వివిధ విభాగాలలో,స్టేషన్లలో పని చేసిన 43మంది రైల్వే సిబ్బంది పదవీ విరమణ చేశారు. వీరితో పాటు వివిధ కారణాల వల్ల ఉద్యోగ విరమణ చేసిన మరో 8మందితో కలిపి మొత్తం 51మంది లబ్ధిదారులకు రూ.16,55,38,666లను పంపిణీ చేశారు.

# హంద్రీనీవాపై 9న వేలాది మందితో నిరాహార దీక్ష చేస్తా

### - రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



హంద్రీనీవా లైనింగ్ పనులను పరిశీలిస్తున్న రాప్తాడు మాజీఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 2 ప్రభాతవార్త బ్యూరో** హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేపట్టి కాంక్రీట్ వేయడం ద్వారా శాశ్వతంగా రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతి సారి కరువును వరంగా భావించి రైతుల పేరుతో నిధులను దోపిడి చేస్తున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని అనంతపురం, కర్నూలు జిల్లాలకే పరిమితం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హంద్రీనీవా విషయంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఈ నెల 9వ తేదిన వేలాది మంది రైతులతో నిరాహారదీక్ష చేపడుతున్నానని, ఇందుకోసం పోలీసుల అనుమతి కోరానని, అనుమతి ఇవ్వకపోతే తమ స్వగ్రామమైన తోపుదుర్తి ఇంటిలోనే ఉండి నిరాహార దీక్షకు దిగుతానని ఆయన అల్టిమేటం ఇచ్చారు. సోమవారం రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు వద్ద హంద్రీనీవా లైనింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంత రైతులను సీఎం చంద్రబాబు అంటరానివారిగా చూస్తున్నారని ధ్వజమెత్తారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేయొద్దని, లైనింగ్ పనులు చేస్తే భూగర్భ జలాలు అడుగంటుతాయని, ఈ ప్రాంత కరువు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ముందస్తుగా ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు హెచ్చరికలు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇందుకోసం లైనింగ్ పనులను అడ్డుకునేందుకు ధర్నాలు చేయాలని చూసినా, గ్రామల్లో రచ్చ బండలు పెట్టే ప్రయత ్న చేసినా పోలీసులు అడ్డుకుంటూన్నరని, నిరసన కార్యక్రమాలకు అనుమతి ఇవ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ఒక్క పథకమైన అమలుచేశారా..

### నిరసనగా 4న వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేయాలి

### వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి,శైలజనాథ్



**బుక్కరాయసముద్రం జూన్ 2 ప్రభాతవార్త** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలను వెన్నుపోటు పొడిచారని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గం శైలజనాథ్ విమర్శించారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయం సమీపంలో ఈ నెల 4వ తేది తలపెట్టబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం పై మండల వైసీపీ శ్రేణులతో సాకే శైలజనాథ్, అనంతవెంకటరామిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, అనుబంధ సంఘాల పరిశీలకులు సురేంద్ర హాజరై వెన్నుపోటు దినం నిరసన పోస్టర్లను వైసీపీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కల్లబొల్లి మాటలతో చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్యపెడుతున్నారు. హామీలు అమలు చేయకుండా అరాచక పాలన సాగిస్తూన్నారన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల పై దాడులు చేయడమేకాకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారు. హామీలు అమల పై కూటమి ప్రభుత్వం పై ఒత్తిడిని తీసుకరావడమే లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 4వతేదిన ఆయా నియోజకవర్గంలోని వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని కోరారు. నార్పల మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర నుంచి ప్రజలను భాగస్వామ్యం చేసుకొని ర్యాలీ ప్రారంభంవుతుందన్నారు. నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అబిమానులు అనుబంధ సంఘనాయకులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాకే శైలజనాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్పంచు పార్వతి, జడ్పిటీసీ భాస్కర్, మాజి సింగిల్‌విండో అధ్యక్షులు పెద్దవెంకటరెడ్డి, నాగలింగారెడ్డి, కొర్రపాడు భాస్కర్‌రెడ్డి, కన్వీనర్ నరేష్, ముత్యాలుశీనా, నందినేని మల్లి, పెద్దకొండయ్య, పూల నారాయణస్వామి, రేకులకుంట నారాయణస్వామి, పూల ప్రసాద్, గాంధీనగర్ ఆది, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ వరికూటి కాటమయ్య, రాష్ట్ర బిసిసెల్ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, చెదుళ్ళ సర్పంచ్‌శ్రీనివాసురెడ్డి, గంగరాజు, నాగ, బయపరెడ్డి, లక్ష్మీనారాయణ, వ ఱత్యాలురంగా, చెరుకూరి ఆది, వడియంపేట అంజి, బుల్లే రాజా తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# యోగాభ్యాసంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**గుత్తి, జూన్ 2 ప్రభాతవార్త** నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వైవిధ్యంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని గుత్తి కోటలోని గుర్రపు శాల వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. గుత్తి కోటకు చేరుకున్న కలెక్టర్‌కు ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ ఓబులేసు, ఎంపిడిఓ ప్రభాకర్, మండల అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సందర్భంగా స్కౌట్ విద్యార్థులు కలెక్టర్‌ను సగౌరవంగా కోట వద్దకు తీసుకెళ్లారు. అనంతరం కోటపై గుర్రపు శాల వద్ద వున్న విశాల మైదానంలో దాదాపు 1500 మందితో యోగాభ్యాసాలను చేయించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్ఓ మలోల, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవితో పాటు పెద్ద సంఖ్యలో ఔత్సాహికులు యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోటపైకి దాదాపు 20 నిమిషాలకు పైగా ట్రెక్కింగ్ చేయడం మధురానుభూతి ఒక వ్యాయామన్నారు. గుత్తి కోటలో జనవరి నెలలో గుత్తి కోట ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం 50 లక్షల రూపాయలు నిధులను కేటాయించిందని ఆయన ప్రకటించారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా శారీరక రుగ్మతలను దూరం చేసుకోవచ్చని ఆయన అన్నారు. గుత్తి కోట అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు.

## డాక్టర్ కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా 8వ ర్యాంక్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సోమవారం విడుదల అయిన జెఇఇ అడ్వాన్స్‌డ్- 2025 పోటీ పరీక్ష ఫలితాల్లో డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీలలో మొదటి 100లోపు 13 ర్యాంకులు సాధించారు. కొరికన రసజ్ఞ ఆలిండియా 8వ ర్యాంకు, ఎం మణిదీప్ వర్మ 21వ ర్యాంకు, ఎస్ నిర్మిత్ 29వ ర్యాంకు, సిహెచ్ చేతన్ 34వ ర్యాంకు, కె ధీరజ్ 37వ ర్యాంకు, ఎల్ చెర్విత 41వ ర్యాంకు, జి ప్రత్యూష 47వ ర్యాంకు, ఎన్ హేమంత్ అభిరామ్ 48వ ర్యాంకు. పివి శ్రీవినయ్ 50వ ర్యాంకుతో పాటు ఆలిండియా 54, 73, 78, 91 వంటి ర్యాంకులు 13 ర్యాంకులు సాధించారు. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 78వ ర్యాంకు సాధించటం గమనార్హం. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

## ప్రతిపక్షాల హక్కులు కాలరాసేలా ప్రభుత్వ పాలన: ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్

**గూడూరు, జూన్ 2, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఏడాది క్రితం అధికారాన్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం త్వరలోనే కూలిపోయే ప్రభుత్వమని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ జోస్యం చెప్పారు. ఏడాది పాలనా కాలంలో సంక్షేమ పథకాలు సున్నా అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని విమర్శించారు. గూడూరు సనత్ నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టి ఈనెల నాలుగో తేదీకి ఏడాది పూర్తవుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలను నిర్వీర్యం చేసినందుకు నిరసనగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు కొనసాగుతున్నాయని చెప్పారు. బ్రిటిష్ పాలనలో కూడా ఇటువంటి కక్ష సాధింపు లేదని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో సమన్వయంతో పార్టీ రాష్ట్రంలో చిరస్థాయిగా ఉండేలా కార్యచరణ జరుగుతుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గూడూరు నియోజకవర్గ ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని వెల్లడించారు. హుందాగా రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు మెట్ట రాధాకృష్ణారెడ్డి, సుభాన్, యద్దల మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి-జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో నంబర్ వన్ శ్రీచైతన్య




**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** యావత్ భారత దేశంలో విస్తరించిన శ్రీచైతన్య విద్యాసంస్థకు నేడు విడుదలైన ఐఐటి-జెఇఇ అడ్వాన్స్‌డ్ -2025 ఫలితాల్లో ఆలిండియా 1వ ర్యాంక్‌తో పాటు, ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 3, 5, 6, 11 ర్యాంకులతో శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఆలిండియా 1వ ర్యాంక్ సాధించిన వంగాల అజయ్ రెడ్డి జనరల్-ఈడబ్ల్యూఎస్, జెఇఇ మెయిన్2025లో 300కి 300 మార్కులతో ఆలిండియా 1వ ర్యాంక్‌ను సాధించడం గమనార్హం. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది శ్రీచైతన్య. ఆలిండియా 1వ ర్యాంక్ డిజి రుత్విక్ సాయి(ఓబిసి), ఆలిండియా ఓపెన్ కేటగిరి 3వ ర్యాంక్ ఎంఎ జిద్దుసేన్, 5వ ర్యాంక్ ఉజ్వల్ కేసరి, 6వ ర్యాక్ అక్షత్ కుమార్ చౌరాసియా, 11వ ర్యాంక్ అర్నవ్ నిగమ్, 16వ ర్యాంక్ దేవదుత్త మఝ్జి, 18వ ర్యాంక్ రుత్విక్ సాయి, 19వ ర్యాంక్ వంగాల అజయ్ రెడ్డి, ఓపెన్ కేటగిరిలో టాప్10లోపు 3 ర్యాంకులతో పాటు, 20 లోపు 7 ర్యాంకులు, 50 లోపు 19 ర్యాంకులు, 100 లోపు 29 ర్యాంకులు సాధించారు.

ఈసారి కూడా ఐఐటీల్లో మొదటి వరుసతో పాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం శ్రీచైతన్య విద్యార్థులదేనని ఈ సందర్భంగా విద్యాసంస్థల సిఈవో అకడమిక్ డైరెక్టర్ సుష్మ హర్షం వ్యక్తం చేశారు. దీనంతటికి కారణమైన దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ... అనితరసాధ్యమైన ప్రోగ్రాములతో, మైక్రో షెడ్యూల్స్, ఆలిండియా టెస్ట్ సిరీస్ ప్రోగ్రాములతో మాత్రమే ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటి ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు.

## ఈ దుష్ట సంప్రదాయం చంద్రబాబును వదలదు: సజ్జల

**విజయవాడ జూన్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను ఆయన పరామర్శించారు.

అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారంపనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు.

# తిరుమల సమాచారం

## స్మార్ట్‌స్టిక్స్ శబ్దాలతో చిరుతల పరార్! అలిపిరి టిటిడి ప్రయోగాత్మకం

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందనామస్మరణలతో నిత్యం భక్తులతో రద్దీగా ఉండే అలిపిరి కాలినడక మార్గంలో ఇటీవల చిరుతలు సంచారంతో భక్తులు భయపడుతున్నారు. భక్తుల రక్షణకు టిటిడి అధికారులు సాంకేతిక చర్యలు తీసుకుంటున్నారు. భక్తుల రక్షణకు స్మార్ట్‌స్టిక్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇవి శబ్ధం చేయడం, కాంతులతో విరజిమ్మడం చేస్తుంది. ఈ కాంతి,శబ్ధానికి చిరుతులు,ఏనుగులు దూరంగా పరుగులుతీస్తాయి. అత్యవసరానికి విద్యుత్ షాక్ వ్యవస్థ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం కాలినడక దారిలో 20 స్టిక్స్ ఉండగా మరో 30వరకు రానున్నాయి. కాలినడక మార్గంలో ఏడోమైలు వద్ద చిరుతల సంచారం. శ్రీవారిమెట్టుమార్గంలో చిరుత ఉండటంతో భక్తుల రక్షణ అత్యవసరంగా చర్యలు తీసుకుంటున్నారు. గాలిగోపురంనుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిసరాల్లో మరింత భద్రత కల్పిస్తున్నారు.



## ప్రజలంతా సంతోషంగా ఉండాలి: ప్రముఖులు

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.వెంకటరమణ, కంట్రోలర్ ఆఫ్ ఆడిటర్ జనరల్ సంజయ్‌మూర్తి, మాజీకేంద్రమంత్రి పల్లంరాజు, జనసేననేత బొలిశెట్టిసత్యనారాయణ తదితరులు కుటుంబంతో కలసి తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆనందం - సినీనటుడు శుభలేఖసుధాకర్ దంపతులు



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో మనసు ఆనందంగా ఉందని సినీనటుడు శుభలేఖసుధాకర్, గాయని ఎస్‌పి శైలజ తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్న సుధాకర్ కుటుంబంతో ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ధ్వజారోహణంతో గోవిందరాజుని బ్రహ్మోత్సవాలు ఆరంభం

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో మొదలయ్యాయి. వైఖానస ఆగమోక్తంగా జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు ఉదయం మిధున లగ్నంలో వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ గరుడచిత్రంతో కూడిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. అనంతరం శ్రీవారి ఆస్థానం జరిపించారు. అంతకుముందు ఉదయం గోవిందరాజస్వామి ఉత్సవర్లు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై నాలుగు మాఢవీధుల్లో విహరించారు. బ్రహ్మోత్సవాలకు టిటిడి విస్తృత ఏర్పాట్లుచేసింది. గోవిందరాజుని బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 6వతేదీ గరుడవాహనం, 9న రథోత్సవం, 10న చక్రస్నానంతో ముగుస్తాయి. ఉదయం 10గంటలకు కల్యాణమండపంలో స్వామివారికి అమ్మవార్ల ఉత్సవర్లకు విశేష స్నపతిరుమంజనం నిర్వహించారు. రాత్రి తొలివాహనంగా పెద్దశేషునిపై గోవిందరాజస్వామి ఊరేగి భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ విఆర్ శాంతి, ఎఇఒ మునికృష్ణారెడ్డి, శ్రీవారిసేవకులు, అర్చకులు పాల్గొన్నారు.

## 'నంది' కొత్త చిత్రం దర్శకత్వం వహిస్తున్నా: సినీనటుడు సోనూసూద్



**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** 'నంది"కొత్త చిత్రం దర్శకత్వం వహిస్తున్నానని, ఆ చిత్రంలో నటుడుగా కూడా నటిస్తున్నానని సినీనటుడు సోనూసూద్ తెలిపారు. ఈ చిత్రం అన్నివర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని చిత్రీకరణ ఉంటుందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రపంచ శ్రేయస్సుకోసం ప్రార్థిస్తున్నానని ఆయన చెప్పారు. తన కుటుంబంతో కలసి సోనూసూద్ సోమవారం వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామిని సుప్రభాతసేవలో పాల్గొన్నారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారి సేవ అనంతరం ఆశీస్సులందుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

### ఎస్వీఅన్నప్రసాదంకు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా,శుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదాల ట్రస్ట్‌కు దాతలు తమవంతు విరాళాలందిస్తున్నారు. సోమవారం విజయవాడకు చెందిన డాక్టర్ సాత్విక టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. ఈ విరాళాలను ఉదయం రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి డిడిని అందజేశారు.

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో ఆలిండియా టాప్ 10లో 5 ర్యాంక్‌లతో నారాయణ డామినేషన్!




**టాప్ 10లో 3, 4, 6, 7, 10 వంటి 5 ర్యాంకులతో ఏకఛత్రాధిపత్యం!**

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** సోమవారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాలలో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తాచాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మాజిద్ హుస్సేన్ 3వ ర్యాంక్, పార్థ్ మందర్ వార్తక్ 4వ ర్యాంకు, అక్షత్ చౌరాసియా 6వ ర్యాంక్, సాహిల్ డియో 7వ ర్యాంక్, వడ్లమూడి లోకేష్ 10వ ర్యాంక్‌తో టాప్ 10 ర్యాంకుల్లో 5 ర్యాంకులు నారాయణ కైవశం. 17, 20, 21, 22, 23, 27, 29, 30, 31, 34, 37, 38, 40, 43, 44, 46, 49, 50, 51, 52, 53, 54, 56, 57, 58, 63, 64, 73, 76, 77, 80, 82, 83, 85, 87, 88, 91, 98 2 5 100 43 విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూరనారాయణ పి శరణినారాయణ తెలిపారు.

ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 1, 2, 2, 2, 4, 5, 7, 8, 10, 10 వంటి 10లోపు 10 ర్యాంకులు, 50 లోపు 42 ర్యాంకులు, 100 లోపు 75 ర్యాంకులను కైవసం చేసుకుని ఐఐటి ఆశయాలను సాకారం చేయటంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటిరారని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా దాదాపు 180000 మందికి పైగా విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి సింధూర నారయణ మాట్లాడుతూ అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్లు, మైక్రో షెడ్యూల్, బెస్ట్ స్టడీ మెటీరియల్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, టాప్ ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘనవిజయానికి కారణాలని తెలిపారు. 8 వ తరగతి నుండే జెఈఈకి అవసరమైన శిక్షణ అందించటంతోపాటు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల్లో ఎలాంటి క్లిష్టమైన ప్రశ్నలు వచ్చిన తక్కువ సమయంలో సరైన సమాధానం గుర్తించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ ఎన్‌లెర్న్ యాప్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టులు ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహించటం వల్లనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభా పాటవాలను ప్రదర్శించగలిగారని తెలిపారు. ఈ విధానాల వల్లే తెలుగు రాష్ట్రాల నుండి అత్యధిక విద్యార్థులు, జాతీయస్థాయిలో నారాయణ నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఐఐటిల్లోకి ప్రవేశిస్తున్నట్లు పేర్కొన్నారు. టాప్ ర్యాంకులు సాధించిన వారికి అత్యధిక సంఖ్యలో నారాయణ స్కూల్లో చదివిన విద్యార్థులే ఉన్నారన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు..

## మానవవిలువలు పెంపొందించేందుకే 'సద్గమయ' :జెఇఒ వీరబ్రహ్మాం

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లో మానవీయ విలువలు పెంపొందించేలా, హిందూ సనాతన ధర్మం బోధించేందుకు ''సద్గమయం''కార్యక్రమం దోహదపడుతుందని టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమం త్వరలో చేపట్టనున్నామన్నారు. విద్యార్థుల్లో సహనం, సానుభూతి, నిజాయితీ, కరుణ, విశ్వాసం, పట్టుదల క్రమశిక్షణ వంటి అంశాలను పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండే అంశాలను శిక్షణ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన ఆదేశించారు. సోమవారం రాత్రి టిటిడి పరిపాలనభవనంలోని సమావేశం మందిరంలో టిటిడి ఆల్‌ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి రాజగోపాల్, ఎస్ఇ మనోహరం, డిఇఒ వెంకటసునీల్, విఎస్ఓ సదాలక్ష్మి, సిఎంఓ డాక్టర్ నర్మద, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్; సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి ,ఎస్వీబిసి ఒఎస్‌డి పద్మావతితో కలసి జెఇఒ వీరబ్రహ్మాం మాట్లాడారు.

ఈ సందర్భంగా హెచ్‌డిపిపి కార్యదర్శి రఘునాథ్ విద్యార్థుల్లో నైతికత, వ్యక్తిత్వవికాసం. సామాజిక సేవ, నైపుణ్యాలు, తల్లిదండ్రులు,

ఉపాధ్యాయులపట్ల ప్రేమ, ఆప్యాయత, కృతజ్ఞత ,కరుణ, సమగ్రతలను

పెంపొందించడం ద్వారా విద్యార్థులను దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంఅని వివరించారు.

# వరదలతో మణిపూర్ అతలాకుతలం

## అసోంలోనూ బీభత్సం

### 34 మంది మృతి, సహాయ శిబిరాలకు వేలాది ప్రజానీకం

**ఇంఫాల్, జూన్ 2:** మణిపూర్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకూ 19 వేల మందిపై ఈ వరదలు తీవ్ర ప్రభావం చూపించాయి. నదుల గట్లకు గండ్లు పడ్డాయి. మొత్తం 3365 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 19,811 మంది వరదలకు దెబ్బతిన్నారు గడచిన నాలుగురోజులుగా మణిపూర్‌ను వరదలు, భారీ వర్షాలు ముంచెత్తుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 31 సహాయ శిబిరాలు ప్రారంభించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో మరింత తీవ్రస్థాయిలో వరదలు, వర్షాల ప్రభావం ఉండటంతో అక్కడి లోతట్టు ప్రాంతాల ప్రజలను వారి ఇళ్లు ప్రాంతాలను ఖాళీచేయించారు. హీంగ్‌గాంగ్, వాంఖేయి, ఖురాయి అసెంబ్లీ నియోజక వర్గాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇంఫాల్ తూర్పుజిల్లా మరింతగా దెబ్బతిన్నది. మొత్తం 47 చోట్ల కొండచరియలు విరిగిపడి అపారనష్టం కలిగించాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఖురాయి, హీన్‌గాంగ్, చెకాన్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. అనేక ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోయింది. అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్యకేంద్రాలు, వివిధ వాణిజ్య కాంప్లెక్స్‌లలో కూడా వర్షపునీరు నిలిచింది. ఆకాశవాణి ఇంఫాల్ కాంప్లెక్స్, ప్రభుత్వ ఆధ్వర్యంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటివి వరద నీట మునిగిపోయాయి. చెకాన్ ప్రాంతంలో ఇంఫాల్ నది పొంగిపొర్లడంతో ఈ నష్టం సంభవించింది. నెహ్రూ మెడికల్‌సైన్స్‌స్‌లో చికిత్స పొందుతున్న అనేకమందిని ఇతర ఆసుపత్రులకు తరలించారు. స్థానిక క్లబ్బులు, వలంటీర్లు, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది రోగులను ఇతర ప్రాంతాలకు తరలించడంలో సాయం అందించారు. మహిళా ఆర్థోపేడిక్, సర్జరీ వార్డులు కింది భాగంలోనే ఉండటంతో వర్షపునీట మునిగిపోయాయి. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లా వివిధ ప్రాంతాల్లో పర్యటించి వరద పరిస్థితిని అంచనా వేసారు. అసోం రైఫిల్స్ సిబ్బంది సుమారు 800 మందిని రక్షించి ఇతర ప్రాంతాలకు తరలించారు. ప్రధాన కార్యదర్శి పికెసింగ్ ఇతర సీనియర్ అధికారులు కాంగ్లానాంగ్‌పాక్ తాంగ్, లైరిక్యేంగ్‌బామ్ లేకాయ్, సింగ్‌జామేయి వంతెనల ప్రాంతంలో వర్షపునీరు వచ్చిచేరింది ఇరిల్ నదీ ఇంఫాల్ తూర్పు జిల్లాలో ప్రమాదస్థాయిని దాటింది. వరదల ప్రభావంతో గవర్నర్ వేసవి సెలవులను పొడిగించారు. తూర్పు,పశ్చిమ ఇంఫాల్‌జిల్లాల్లోను, సేనాపతి సబ్‌డివిజన్‌సేనాపతి జిల్లాల్లో తదుపరి ఉత్తర్వులు అందేంతవరకూ మూసి ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సేనాపతి నది వ్యూలాండ్‌కాలనీలో పొంగి ప్రవహించింది. లోక్‌సభ ఎంపిక అంగోంచా బిమల్ అకోయిజామ్ మాట్లాడుతూ గవర్నర్ వెంటనే ఈ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని అభ్యర్థించారు. ఈమేరకు గవర్నర్‌కు అకోయిజామ్ లేఖరాసారు. ఈశాన్యరాష్ట్రాల్లో వరదలకు ఇప్పటివరకూ 34మంది చనిపోయారు. అసోంలో అయితే మొత్తం 764 గ్రామాలు వరదనీట మునిగిపోయినట్లు తేలింది. హోంమంత్రి అమిత్‌షా అసోం సీఎం హిమంత్ బిశ్వ శర్మతో ఫోన్‌లో మాట్లాడారు.



మణిపూర్‌లో వరద బీభత్స దృశ్యం

## కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి

### మరో ఏడుగురికి తీవ్రగాయాలు

**కోల్‌కత్తా, జూన్ 2:** సిక్కింప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతోముగ్గురు వ్యక్తులు చనిపోగా మరో ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది ఆచూకీ గల్లంతయింది. సిక్కింలోని ఛాతెన్‌వద్ద సైనిక స్థావరంపై కొండచరియలు విరిగిపడటంతో ఈ ప్రమాదం సంభవంచింది. ఆదివారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వర్షాలు కురుస్తుండటంతో పరిసరాల్లోని కొండలపైనుంచి చరియలు విరిగిపడ్డాయి. ఇప్పటివరకూ ముగ్గురి మృతదేహాలను రికవరీచేసారు. నలుగురు వ్యక్తులను స్వల్పగాయాలతో ఉండగా వెలికి తీసారని రక్షణ అధికారులు తెలిపారు. రక్షణ బృందాలు నిరంతరం అక్కడ పనిచేస్తున్నాయి. భారీ వర్షాలు



కురుస్తున్నా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో ప్రొక్లెయిన్లసాయంతో సహాయక చర్యలు చేపట్టారు. గడచిన కొద్దిరోజులుగా సిక్కింలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.కుంభవృష్టితో కొండ ప్రాంతాలన్నీ వరదనీట మునిగి పోయాయి. దీనితో ప్రజల దైనందిన జీవితాలకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడింది.

## వేటకొడవళ్లతో వెంటాడి వ్యక్తి హత్య

### ఆస్తి తగాదాలే కారణమన్న పోలీసులు



**కొప్పల్(కర్ణాటక), జూన్ 2:** ఆస్తి వివాదానికి సంబంధించి ఏడుగురు వ్యక్తులు ఒక వ్యక్తిపై వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బాధితుడు కొప్పల్‌కు చెందిన వెన్నప్పనారినాల్ అని గుర్తించారు. దుండగులు వేటకొడవళ్లతో వెంటపడటంతో సమీపంలోని బేకరీలోకి పరుగులుతీసాడు. అయినా కూడా దుండగులు వెంటపడి బేకరీలోనే వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బేకరీలో ఇద్దరు వ్యక్తులు ఆతడిపై దాడికి దిగినట్లు సిసిటివి ఫుటేజిలో కనిపించింది. ఒక వ్యక్తి పెద్ద కర్ర దుంగతో ఆతని తలపై కొట్టాడు. దీనితో కిందపడిన ఆతనిపై వేటకొడవళ్లతో దారుణంగా పొడిచి హత్యచేసారు. బాధితుడు సర్కిల్‌లో ఉన్న బేకరీలోకి పరుగులుతీస్తే ఆగంతకులు కూడా ఆతని వెంటనే పరుగులుతీసి మారణాయుధాలతో దాడికి దిగారు. కొన్ని సెకన్ల తర్వాత నారినాల్ బేకరీ బయటకు పరుగులుతీసాడు. గాయాలతో పరుగులుతీస్తున్న నారినాల్ వెంటపడి దుండగులు ఆతడిని అనేకసార్లు పొడిచారు. బాధితుడు చనిపోయాడని ధృవీకరించుకున్న తర్వాత నిందితులంతా ఆప్రాంతంనుంచి వెళ్లిపోయారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఏడుగురిని అరెస్టు చేసారు. వారంతా రవి, ప్రదీప్, ఇద్దరు మంజునాథ్‌లు, నాగరాజ్, గౌతమ్, ప్రమోద్‌లని పోలీసులు తెలిపారు. వీరిమధ్య పాత శతృత్వం కొనసాగుతున్నట్లు రానురాను పెరిగి హత్యకు దారితీసిందని చెపుతున్నారు. నేరస్థలాన్ని సీనియర్ అధికారులు సందర్శించారు. మరికొందరిని అరెస్టుచేయాల్సి రావడంతో గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. సమగ్ర దర్యాప్తు జరుగుతుందని, ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేస్తామని సీనియర్ అధికారులు తెలిపారు.

## 12యేళ్ల తర్వాత పంజాబ్ డీఎస్పీకి బెయిల్



**చండీఘడ్, జూన్ 2:** అర్జున్ అవార్డు గ్రహీత, పంజాబ్ పోలీసు శాఖలో డీఎస్పీగా చేసిన జగదీశ్ భోలా 12 ఏళ్ల తర్వాత ఇవాళ పంజాబ్‌లోని భటిండా సెంట్రల్ జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. మే 21వ తేదీన పంజాబ్, హర్యానా హైకోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. సుమారు 700 కోట్ల విలువైన సింథటిక్ నార్కోటిక్స్ డ్రగ్ రాకెట్‌లో జగదీశ్ నిందితుడిగా ఉన్నాడు. బోలా రిలీజైన విషయాన్ని భటిండా సెంట్రల్ జైలు సూపరిటెండెంట్ మంజిత్ సింగ్ సిద్దూ ధృవీకరించారు. కఠినమైన షరతులపై హైకోర్టు బెయిల్ ఆదేశాలు జారీ చేసింది. 5 లక్షల పూచీకత్తుపై అతనికి బెయిల్ మంజూరీ చేశారు. పాస్‌పోర్టును అతను సరెండర్ చేశారు. కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టులో పాల్గొనాలని ఆదేశించారు. జైలు నుంచి రిలీజ్ 15 రోజుల్లోనే అతను 100 మొక్కలను నాటాల్సి ఉంటుంది. 2013 నవంబర్‌లో జగదీశ్ భోలాను అరెస్టు చేశారు. అంతర్ రాష్ట్ర డ్రగ్ ట్రాఫికింగ్ నెట్వర్క్‌లో అతన్ని ప్రధాన వ్యక్తిగా గుర్తించారు. పంజాబ్ పోలీసు శాఖ, కేంద్ర ఏజెన్సీలు అతన్ని పట్టుకున్నాయి. సుమారు 700 కోట్ల ఖరీదైన సూడోఫెడ్రిన్ లాంటి సింథటిక్ డ్రగ్స్‌ను ఆ సమయం నుంచి స్వాధీనం చేసుకున్నారు. 2019లో సీబీఐ కోర్టు అతనికి 24 ఏళ్ల శిక్షను ఖరారు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో అతనికి 2024లో మరో పదేళ్ల శిక్ష పడింది. ఒకప్పుడు భారతీయ రెజ్లింగ్‌లో బోలాను కింగ్ కాంగ్‌గా పిలిచేవారు. 1991 ఏషియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు.

## సింధుప్రావిన్స్ హిందూ ఆలయ భూములు కబ్జా



**కరాచీ, జూన్ 2:** పాకిస్థాన్‌లోని సింద్ ప్రావిన్సులో హిందువులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఆ ప్రావిన్సులోని హైదరాబాద్ సిటీలో ఉన్న చరిత్రాత్మక ఆలయానికి చెందిన ఆరు ఎకరాల భూమిని కబ్జా చేసిన నేపథ్యంలో నిరసన చేపట్టారు. ముసా ఖతియాన్ జిల్లాలో ఉన్న టాండో జామ్ పట్టణంలో ఈ ఆందోళన జరిగింది. కరాచీకి 180 కిలోమీటర్ల దూరంలో ఆ ప్రాంతం ఉన్నది. ముసా ఖతియాన్‌లో ఉన్న శివాలయాన్ని ఆక్రమించి, అక్కడ అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నట్లు హిందూ సంఘం నేత సీతల్ మేఘ్వార్ ఆరోపించారు. నిరసన ప్రదర్శలో మహిళలు, చిన్నారులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ దళిత్ ఇతెహాద్ సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన నిర్వహించారు. శ్మశానవాటిక వద్ద కూడా నిర్మాణం జరుగుతున్నట్లు హిందూ నేత రామ్ సుందర్ తెలిపారు. నిర్మాణాలు చేపడుతున్న సింధ్‌లోని శక్తివంతమైన ఖాష్‌ఖేలీ వర్గానికి చెందిన బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్ సిటీలో నిరసన చేపడుతామని ఓ హిందువు తెలిపారు.


## విరాట్ కోహ్లి పబ్‌పై కేసు నమోదు




**బెంగళూరు, జూన్ 2 :** టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కి చెందిన ఓ పబ్‌పై కేసు నమోదైంది. బెంగళూరులోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లికి చెందిన వన్ 8 కమ్యూన్‌లో స్మోకింగ్ జోన్ లేకపోవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. కాగా, కోహ్లికి చెందిన ఈ పబ్‌పై కేసు నమోదు కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో పలు కారణాలతో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి ఉండటంతో గతేడాది జులైలో కేసు బుక్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి భారీగా సౌండ్లు రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీసులు నగరంలోని రెస్టారెంట్లు, బార్లు, పబ్బులపై స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్‌జీ రోడ్డులోని వన్ 8 కమ్యూన్, చర్చి స్ట్రీట్‌లోని ఎంపైర్ రెస్టారెంట్, బ్రిగేడ్ రోడ్డులోని పాంజియో బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అర్ధరాత్రి దాటినా తెరిచి ఉంచడంతో ఆయా రెస్టారెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత గతేడాది డిసెంబర్‌లో కూడా ఈ పబ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహా నగర పాలిక అధికారులు గుర్తించి నోటీసులు జారీ చేశారు.

## కొలరాడో మాల్‌లో దుండగుడి యాసిడ్ దాడి

**కొలరాడో, జూన్ 2:** అమెరికాపై ఉగ్రవాదులు మళ్లీ పంజా విసిరారు. కొలరాడోలోని ఓ మాల్ పై దాడి చేశారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇప్పటివరకు ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదని పోలీసులు వెల్లడించారు. ఇది ఉగ్రవాద చర్యగా ఫెడరల్ బ్యురో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నిర్ధారించింది. దీన్ని ఉగ్రదాడిగా భావిస్తు న్నామని ఎఫ్బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు. ఎఫ్బీఐ ఏజెంట్లు రంగం లోకి దిగారని, స్థానిక పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ దర్యాప్తు మొదలు పెట్టారని వివరించారు. కొలరాడో బౌల్డర్ లో గల పెరల్ స్ట్రీట్ మాల్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ దేశ కాలమానం ప్రకారం. మధ్యాహ్నం 1:26 నిమిషాలకు ఈ దాడి సంభవించింది. పెరల్ స్ట్రీట్ మాల్ లో ఓ సెలబ్రేషన్ లో పాల్గొన్న పాలస్తీనియన్లపై ఓ వ్యక్తి మొలొటొవ్ కాక్ టెయిల్ వంటి కెమికల్ ను చల్లాడు. దీన్ని ఫైర్ బాంబ్స్‌గా ఆ తరువాత పోలీసులు నిర్ధారించారు. రెండు పెద్ద బాటిళ్లతో అతను సంఘటన స్థలానికి చేరుకోవడం, హఠాత్తుగా అక్కడున్న వాళ్లపై దీన్ని చల్లడానికి సంబంధించిన వీడియోలు విడుదల అయ్యాయి. ఈ ఘటనలో పలువురికి కాలిన గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిని ఇజ్రాయెల్ మద్దతు దారుడిగా భావిస్తోన్నారు.



## కెనడా జీ7 సమావేశానికి భారత్ డుమ్మా!



**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రత్యేక ఖలిస్తాన్ ఉద్యమానికి మద్దతుగా ఉన్న వారికి మద్దతిస్తున్న కెనడా భారత్ తో దౌత్యసంబంధాలను తెంచుకుంటూ పోతోంది. గతంలో ఖలిస్తాన్ ఉగ్రవాది హార్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగాక్షీణిస్తూవస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలూ దౌత్యవేత్తల బహిష్కరణలు కూడా చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కెనడాలో ప్రభుత్వం మారినా భారత్ వైఖరి మాత్రం మారేలా కనిపించడం లేదు. ఈ నెల 15 నుంచి 17 వరకూ కెనడాలో జీ7 శిఖరాగ్ర సదస్సు జరగబోతోంది. దీనికి ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, బ్రిటన్, జపాన్, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు హాజరవుతున్నాయి. ఈ మేరకు కెనడా పంపిన ఆహ్వానాల్ని ఆయా దేశాలు అంగీకరించాయి. అయితే భారత్ కు మాత్రం కెనడా నుంచి జీ 7 సదస్సుకు రావాలని ఆహ్వానం అందలేదు. జీ7 సభ్య దేశమైన భారత్‌కు కెనడా ఆతిథ్యదేశం హోదాలో ఆహ్వానం పంపాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ ఆహ్వానం రాలేదు. దీంతో భారత్ కూడా ఈ సదస్సు విషయంలో కీలక నిర్ణయం దిశగా అడుగులేస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ కెనడాలో జరిగే జీ7 సదస్సుకు ఆహ్వానం అందినా వెళ్లకపోవచ్చని తెలుస్తోంది.




## సిసిలీలో మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం విస్ఫోటం

**అంకారా, జూన్ 2:** ఇటలీలోని సిసిలీలో మంచుతో కప్పబడిన 'మౌంట్ ఎట్నా' అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. దీంతో అగ్నిపర్వతం నుంచి బూడిద పెద్ద ఎత్తున ఎగసిపడుతోంది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన విస్ఫోటనం అర్ధరాత్రి మూడుగంటల తర్వాత గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలవడంతో పర్యాటకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు అప్రమత్తమైన అధికారులు సమీప గ్రామ ప్రజలను, పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొన్ని గంటలుగా అగ్నిపర్వతం నుంచి బూడిద ఎగసిపడుతూనే ఉందని ఇలాగే కొనసాగితే మరిన్ని విస్ఫోటనాలు సంభవించే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఏడాదికి ఒకసారైనా ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందుతుందని అక్కడి అధికారులు చెబుతారు. ఎట్నా పర్వతం ఏటా సగటున 14 మిమీ (0.55 అంగుళాలు) చొప్పున మధ్యధరా సముద్రం వైపు కదులుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇక ఈ అగ్నిపర్వతం 2013లో యునెస్కో వారసత్వ జాబితాలో చోటుదక్కించుకోవడం విశేషం.

## ముస్లిం ఓట్లకోసమే ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న మమత

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా!

**కోల్‌కతా, జూన్ 2:** ముస్లిం ఓటుబ్యాంకును సంతృప్తిపరచడానికే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాలను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో మతపరమైన అల్లర్లు రాష్ట్ర ప్రాయోజితమని, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అనేకమంది సీనియర్ నాయకులు వాటిలో పాల్గొన్నారని ఆరోపించారు. ఆ అల్లర్లను ఎదుర్కొనేందుకు సరిహద్దు భద్రత దళాన్ని పంపిస్తామంటే తృణమూల్ సర్కార్ అంగీకరించలేదని, వారు వచ్చి ఉంటే హిందువుల్ని కాపాడటం వీలయ్యేదని చెప్పారు. కోల్‌కతాలో బిజెపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసం గించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో



రాష్ట్ర ఆడబిడ్డలు ముఖ్య మంత్రికి, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పిస్తారు. బంగ్లాదేశ చొరబాటుదారుల కోసం సరిహద్దుల్ని మమత తెరిచి ఉంచారు. దేశభద్ర తతో ముడిపడిన తదుపరి ఎన్నికల్లో రాష్ట్ర సర్కార్‌ను కూకటివేళ్లతో పెకిలించడానికి బిజెపి శ్రేణులు పాటుపడాలన్నారు.




## థగ్‌లైఫ్ విడుదల కోసం హైకోర్టులో 'కమల్' పిటిషన్

**బెంగళూరు, జూన్ 2:** కమల్‌హాసన్ తన సినిమా థగ్‌లైఫ్ విడుదలకోసం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన చిత్రం సజావుగా విడుదలయ్యేందుకు వీలుగా రక్షణ కల్పించాలని ఆయన పిటిషన్ దాఖలు చేసారు. కర్ణాటక ఫిలిం ఛాంబర్ ఇటీవలే థగ్‌లైఫ్‌ను కర్ణాటకలో ప్రదర్శించేందుకు అనుమతించబోమని నిర్ణయించింది. కమల్‌హాసన్ కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకూ ఈనిర్ణయం అమలులో ఉంటుందని హెచ్చరించారు. నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు మొత్తం ఈ సినిమాను బాయ్‌కాట్‌చేయాలని అంచనా వేసారు. వాస్తవానికి ఈసినిమా ఈనెల 5వ తేదీ విడుదలచేయాల్సి ఉంది. ఛాంబర్ పటిష్టమైన నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రంలో ఈచిత్రం విడుదలచేసేందుకు అనుమతించడంలేదని వెల్లడించారు. ప్రముఖ చిత్ర నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిలిమ్స్ స్పందిస్తూ కర్ణాటకలో ఈ చిత్రం నిషేధించకుండా తగు ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే చిత్రప్రదర్శన ప్రాంతాల్లో రక్షణకల్పించాలని చిత్ర నిర్మాతలు, నటులు, థియేటర్ ఓనర్లు, ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేనివిధంగా రక్షణ కల్పించాలని కమల్‌హాసన్ కోరారు. 300 కోట్లతోనిర్మించిన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. మణిరత్నం దర్శకత్వం వహించిన ఈ చిత్రం కమల్‌హాసన్, త్రిష కృష్ణన్, సిలంబరసన్, ఎఆర్ రెహమాన్ సంగీత దర్శకత్వంలో వచ్చాయి. అయితే కర్ణాటక ఫిలింఛాంబర్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో చిత్రనిర్మాతలు హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను ఇంకా లిస్టింగ్ చేయాల్సి ఉంది.

## నాన్‌బెయిలబుల్ వారంట్‌పై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్

**రాంచి, జూన్ 2:** జార్ఖండ్‌లోని చాయిబాసా ఎంపి ఎమ్మెల్యే కోర్టు జారీచేసిన నాన్‌బెయిల్‌బుల్ వారంట్‌పై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జార్ఖండ్ హైకోర్టులో సవాల్ చేసారు. 2018 నాటి పరువునష్టం కేసుకు సంబంధించి దిగువకోర్టు రాహుల్‌కు సమన్లు జారీచేసినా పట్టించుకోకపోవడంతో చివరకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. గతనెల 22వ తేదీనే చాయ్‌బాసా కోర్టు వారంట్ జారీచేసింది. ఈనెల 26వ తేదీ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించింది. సిఆర్‌పిసి సెక్షన్ 205 ప్రకారం తన హాజరును మినహాయించాలని ఆయన తరపు న్యాయవాది పిటిషన్ దాఖలుచేసారు. అయితే ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీనితో రాహుల్‌గాంధీ జార్ఖండ్‌హైకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ తన హాజరును మినహాయించాలని అభ్యర్థించారు. ఇప్పటికే ఒకసారి ఆయన జార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రస్తుతం ఆపిటిషన్ పెండింగ్‌లో ఉంది. చాయ్‌బాసా కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచే



యడం సహేతుకం కాదని ఆయన వాదిస్తున్నారు. బిజెపిపై ఆయన చేసినవ్యాఖ్యలు పరువునష్టానికి దారితీసాయి. బిజెపినేతలు హత్యలుచేసేవారని, అబద్దాలకోరులని చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఈకేసులో కీలకం అయ్యాయి. నిజానికి రాహుల్‌గాంధీమూడు పరువునష్టం కేసులు ఎదుర్కొంటున్నారు. ప్రధాని మోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాపైచేసిన వ్యాఖ్యలకు మరోటి. రెండుకేసులు రాంచి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. మూడోకేసు చాయ్‌బాసా కోర్టు. రాంచిలో దాఖలయిన మొదటికేసుకు సంబంధించి సారే మోడీ చోర్‌హై అంటూ చేసిన వ్యాఖ్యలపైనే దాఖలయింది.

## డ్రోన్ దాడి అద్భుతం: జెలెన్‌స్కీ



**కీవ్, జూన్ 2:** రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి నిర్వహించిన డ్రోన్ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కొనియాడారు. ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ తమ సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయన్నారు. రష్యాకు చెందిన 40 విమానాలను ధ్వంసం చేసిన ఈ దాడికి స్పైడర్ వెబ్‌గా పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన వరుసగా పోస్టులు చేశారు. 'ఇప్పుడే మా స్పెషల్ ఫోర్స్ అధిపతి వాసిల్ మలియుక్ అద్భుతమైన ఆపరేషన్ గురించి వెల్లడించారు. ఇది పూర్తిగా శత్రు భూభాగంలో లక్ష్యాలపై జరిగింది. ఉక్రెయిన్‌పై దాడులకు వాడుతున్న ఆయుధాలను ఎంపిక చేసి మళ్లీ ధ్వంసం చేశాం. రష్యాకు ఇది చాలా తీవ్రమైన నష్టం. ఆ దేశానికి ఇలా జరగాల్సిందే' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు జరగనున్న వేళ ఈ దాడులు చోటు చేసుకోవడం గమనార్హం. దాడుల కోసం ఉక్రెయిన్ డ్రోన్లను కంటెయినర్లలో రష్యాలోకి తరలించింది. అందుకే రష్యా భూభాగంలో 4,400 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకొని వెళ్లి మరీ దాడులు చేయగలిగింది. మధ్యాహ్న సమయం లో ఇర్కుట్స్క్ ప్రాంతంలోని పలు వైమానిక స్థావరాలపై దాడులు చేయడంతో 41 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. దీంతోపాటు ర్యాజన్, ముర్మన్స్క్ ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని రష్యన్ అధికారులు తెలిపారు.

## నోటీసులకు స్పందించని అమెరికా..రాయితీలకు కోత

**వాషింగ్టన్, జూన్ 2:** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యుటిఒ)కు వెల్లడించింది. ముఖ్యంగా భారత్ స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. కాగా ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై న్యూఢిల్లీతో ఎటువంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని




అధికారులు వెల్లడించారు. దీంతో దామాషా ప్రకారం అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను తొలగించాలని భారత్ భావిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ దాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దీంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోందని తప్పుబడుతూ భారత్ ప్రపంచవాణిజ్య సంస్థను ఆశ్రయించింది.

## శర్మిష్టను విడుదల చేయాలి: ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 2:**'ఆపరేషన్ సిందూర్'పై కించపరిచే వ్యాఖ్యలు చేశారని న్యాయవిద్యార్థిని శర్మిష్ట పనోలిని పోలీసులు అరెస్టుచేసిన విషయం తెలిసిందే. కాగా ఆమెను వెంటనే విడుదల చేయాలని ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్ చేసింది. బార్ కౌన్సిల్‌చైర్మన్ సూర్యప్రకాష్ ఖత్రి మాట్లాడుతూ శర్మిష్ట చేసిన పోస్టువల్ల కొందరికి బాధ కలిగినప్పటికీ వెంటనే దానిని డిలీట్ చేసి క్షమాపణలు చెప్పినప్పటికీ ఇటువంటి చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. బాలీవుడ్ ప్రముఖుల మౌనాన్ని ప్రశ్నిస్తూ మే 14న శర్మిష్ట సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియో పోస్ట్ తీవ్ర వివాదాస్పదమైంది. దీంతో తన పోస్టులు, రీల్స్ తొలగించి ఆమె క్షమాపణలు కోరారు.

## రైల్వే స్టేషన్‌లో బాంబులు పెట్టామని బెదిరింపు కాల్స్



**జమ్ము, జూన్ 2:** జమ్మురైల్వేస్టేషన్‌ను బాంబులతో పేల్చివేస్తామని బెదిరింపు కాల్ రావడంతో ఆప్రాంతంలో భద్రతా బలగాలు విస్తృత స్థాయి తనిఖీలుచేపట్టాయి. జమ్ము మెయిన్‌స్టేషన్‌లో బాంబును పెట్టామని ఆగంతకులు ఫోన్లు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పోలీసులు, రైల్వే పోలీసులు వెనువెంటనే రంగంలోకి దిగి మొత్తం స్టేషన్‌లో తనిఖీలుచేసారు. ప్రస్తుతం ఫోన్‌చేసిన వ్యక్తి ఎవరై ఉంటారన్న అంశంపైనే సాంకేతిక అంశాలపరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ గాలింపు కొన్ని గంటలపాటు రైల్వేస్టేషన్‌లో ప్రతి విభాగాన్ని తనిఖీలుచేసారు. ఆదివారం రాత్రినుంచి సోమవారం వరకూ ఇదే తనిఖీలుకొనసాగాయి. పోలీస్ జాగిలాలు, మెటల్ డిటెక్టర్లు వంటివాటితో తనిఖీలు నిర్వహించారు. సీనియర్ అధికారులు, రైల్వే సీనియర్ అధికారులు సైతం ఆఘమేఘాలమీద స్టేషన్‌కువచ్చి తనిఖీలను పర్యవేక్షించారు.

# నేడే తుది పోరు



## పంజాబ్, బెంగళూరు మధ్య హై టెన్షన్ మ్యాచ్
## పొంచి ఉన్న వరుణుడి ముప్పు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025, సీజన్ 18 ఫైనల్ పోరుకు సిద్ధమైంది. నేడు పంజాబ్ కింగ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మధ్య హైటెన్షన్ మ్యాచ్ జరగనుంది. ఇందుకు గాను అహ్మదాబాద్‌లోని ఐకానిక్ నరేంద్ర మోడీ స్టేడియంలో రెండు జట్లు తలపడే చారిత్రాత్మక పోరుకు వేదిక సిద్ధమైంది. రెండు జట్లు ఇంకా ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను ఇప్పటి వరకూ గెలుచుకోకపోవడంతో, ఈ సీజన్‌లో టోర్నమెంట్ కొత్త ఛాంపియన్‌ను పట్టాభిషేకం చేయనుంది. ఈసారి అయినా 'కప్ నమ్దే సాలా' అనాలని బెంగుళూరు ఎదురు చూస్తుంటే, ఒక్కసారైనా కప్ కొట్టాలని పంజాబ్ కూడా అంతే పట్టుదలతో ఉంది. అయితే ఈ ఫైనల్ మ్యాచ్‌కు వరుణిడి ముప్పు పొంచి ఉంది. ఈ కీలక మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, అహ్మదాబాద్‌లో జూన్ 3 సాయంత్రం నుంచి రాత్రి వరకు వాతావరణం మేఘావృతంగా ఉండి, వర్షం పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ సమయంలో గంటకు 10-15 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, దీని వల్ల మ్యాచ్ ఆలస్యం కావచ్చని లేదా ఓవర్లు తగ్గించే అవకాశం హెచ్చరింది.
ఒకవేళ భారీ వర్షం పడితే ఓవర్లు కుదించకుండా మరుసటి రోజు ఈ నెల 4న నిర్వహించన్నారు. ఒక వేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోయినట్లయితే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు. ఇక ఈ ఫైనల్ మ్యాచ్‌లో బెంగుళూరు రాజత్ పాటిదార్ కెప్టెన్సీలో అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు చేరగా, పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో ఆశ్చర్యకరమైన బ్యాటింగ్, బౌలింగ్‌కాంబినేషన్తో ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. రాజత్ పాటిదార్ ఈ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్‌ను నడిపిస్తూ 15 మ్యాచ్‌ల్లో 450 పరుగులు సాధించి, జట్టును ఫైనల్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. ఇక శ్రేయస్ అయ్యర్ కింగ్స్ తరపున 13 మ్యాచ్‌ల్లో 380 పరుగులతో జట్టును సమర్థవంతంగా నడిపించాడు. ఈనేపథ్యంలో రెండువైపులాశక్తివంతమైన బ్యాటింగ్ లైనప్‌లు మరియు ఆటను మార్చేబౌలర్లతో పోరుకు సిద్ధమవుతున్నాయి.




## నార్వే చెస్ టోర్నీలో.. వరల్డ్ నంబర్ వన్‌పై
# గుకేష్ సంచలనం
## హోరా హోరీ పోరులో కార్ల్‌సన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ దిగ్గజం వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఖంగు తినిపించాడు. క్లాసికల్ చెస్ పోటీలో కార్ల్‌సన్‌ను ఓడించడం గుకేశ్‌కు ఇదే మొదటిసారి. అలాగే ఈ గెలుపుతో తొలిరౌండ్లో ఓటమికి గుకేశ్ ప్రతీకారం తీర్చుకున్నట్లు అయింది. సోమవారం జరిగిన ఈ టోర్నీ ఆరో రౌండ్‌లో కార్ట్‌సన్‌ను గుకేష్ ఓడించాడు. చివరి వరకూ హోరా హోరీగా సాగిన ఈ గేమ్‌లో ఎట్టకేలకు గుకేష్ పైచేయి సాధించాడు. ఈ గేమ్‌లో మధ్య వరకూ కార్ల్‌సన్ ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఎండ్‌గేమ్ సమయానికి 34 ఏళ్ల కార్లసన్ చేసిన ఒక చిన్న తప్పిదాన్ని గుకేష్ అవకాశంగా తీసుకుని ఉపయోగించుకున్నాడు. ఆరో రౌండ్‌లో తెల్లపావులతో బరిలోకి దిగిన గుకేశ్ తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుతంగా ఆడాడు. కార్ల్‌సన్ చేసిన చిన్న తప్పును చక్కగా వినియోగించుకుని పూర్తిగా గేమ్‌పై పట్టు సాధించాడు. సొంత వేదికగాపై మాగ్నస్‌ను బోల్తా కొట్టించాడు. కార్లసన్ మ్యాచ్ ఆద్యంతం పైచేయి సాధించినప్పటికీ, ఒత్తిడిని చిత్తుచేస్తూ గుకేశ్ చివరలో ప్రత్యర్థికి చెక్‌మేట్ పెట్టాడు. ఇక గుకేష్ చేతిలో ఓటమిని ప్రపంచ దిగ్గజం కార్ల్‌సెన్ తట్టుకోలేకపోయాడు. ఒక దశలో తీవ్ర అసహనానికి గురైన మాగ్నస్ ఓ మై గాడ్ అంటూ పిడికిలితో ఒక్కసారిగా చెస్ బోర్డు టేబుల్‌పై బలంగా పంచ్ చేశాడు. అనంతరం గుకేష్‌కు రెండు సార్లు సారీ చెప్పి వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయాడు. ఇక వరల్డ్ నెంబర్ వన్ ఆటగాడిని ఓడించిన గుకేష్ కాసేపు షాక్‌లో ఉండిపోయాడు. కాగా ఈ గెలపుతో మూడు విలువైన పాయింట్లు సొంతం చేసుకున్నాడు. తద్వారా ఈ టోర్నీ పాయింట్ల పట్టికలో గుకేష్ రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ప్రస్తుతం అతని స్కోరు 8.5 పాయింట్లు కాగా, రెండో స్థానంలో ఉన్న అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాకు కేవలం ఒక పాయింట్ తక్కువగానే ఉన్నాడు.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో
# అల్కరాజ్ విజయం



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్-2025లో కార్లోస్ అల్కరాజ్ బెన్ షెల్టన్‌ను ఓడించి చివరి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడానికి ప్రస్తుత ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ అమెరికాకు చెందిన 13వ సీడ్ బెన్‌షోల్టన్‌తో జరిగిన పోరులో విజయం సాధించాడు. పారిస్‌లో సోమవారం జరిగిన మ్యాచ్‌లో కోర్ట్ ఫిలిప్ చాట్రియర్‌పై అల్కరాజ్ మూడు గంటలకు పైగా అద్భుతమైన సర్వ్‌లు, పవర్‌హిట్టింగ్‌లు కురిపించాడు. వీటితో పాటు, డ్రాప్‌షాట్‌ల తర్వాత అల్కరాజ్ 7-6 (10/8), 6-3, 4-6, 6-4తో విజయం సాధించాడు. నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన ఈ ఆటగాడు తొలి సెట్‌ను గట్టిగా కైవసం చేసుకున్నాడు, కానీ ఒకే ఒక్క బ్రేక్ పాయింట్ మాత్రమే లభించింది, సుదీర్ఘమైన టైబ్రేక్ ముగింపులో ఇద్దరు ఆటగాళ్లకు ఓపెనర్‌ను కైవసం చేసుకునే అవకాశాలు లభించాయి. రెండో సెట్‌లో అల్కరాజ్ చివరికి పెద్ద ఆటగాడైన షెల్టన్‌పై విరామం తీసుకున్నప్పుడు, అతను రెండు సెట్ల ఆధిక్యంలోకి వెళ్లడానికి సరిపోయింది. కానీ మరోసారి అల్కరాజ్ వరుస సెట్ల విజయాన్ని చూడలేకపోయాడు. షెల్టన్ నాలుగు ఫ్రేమ్‌లలో ఎక్కువ ఓపెన్‌ను ఎడ్జ్ చేయడానికి రెండు సర్వ్ బ్రేక్‌లను అందించాడు. అయినప్పటికీ, 22 ఏళ్ల అతను నాల్గవ సెట్‌లో తిరిగి పుంజుకుని ఆధిక్యాన్ని సంపాదించాడు, తర్వాత సెంటర్ కోర్టులో సంధ్యా సమయం అస్తమించే వరకు ఆడి విజయాన్ని కైవసం చేసుకున్నాడు.

## థాయిలాండ్ ఓపెన్‌లో..
# బాక్సర్లు దీపక్, నమన్‌లకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** థాయిలాండ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున పోటీ పడిన దీపక్, నమన్ తన్వర్ రెండు స్వర్ణాలు సాధించారు. దీంతో భారత్ ఖాతాలో మొత్తం 8 పతకాలు జమ అయ్యాయి. అంతర్జాతీయ దిగ్గజ ప్రత్యర్థులతో పోటీ పడుతున్నప్పటికీ భారత బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శ నలు ఇచ్చారు. బ్యాంకాక్‌లో సోమవారం జరిగిన పురు షుల 75 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ దీపక్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దురఖిమోవ్ జావోఖిర్‌పై 5:0 తేడాతో విజయం సాధించి స్వర్ణం సాధించాడు. అలాగే 90 కిలోల ఫైనల్‌లో మరో భారత్ బాక్సర్ నమన్ తన్వర్ చైనాకు చెందిన హాన్ జుయెజెన్‌పై 4:1 తేడాతో విజయం సాధించాడు. ఇక మహిళల 80+ కిలోల ఫైనల్లో భారత్‌కు చెందిన బాక్సర్ కిరణ్ రజత పతకాన్ని సంపాదించింది. కజకిస్తాన్‌కు చెందిన యెల్డానా తలిపోవా చేతిలో 2:3 తేడాతో ఓడిన ఆమె రజతంతో సరిపెట్టుకుంది. ఇక దీపక్ అబ్దురఖిమోవ్‌పై అద్భుతమైన విజయంతో భారతదేశం యొక్క బంగారు పతకాల జాబితానుప్రారంభించాడు. అతను ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్నా ప్రారంభ రౌండ్ మధ్యలో బౌట్‌ను నియంత్రించడం ప్రారంభించి దూసుకుపోయాడు. అలాగే 90కిలోల ఫైనల్లో, తన్వర్ ప్రారంభంనుంచే హాన్‌పై దూకుడుగా ఆడటం మొదలు పెట్టి, మొదటి రెండు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించడంతో భిన్నమైన విధానాన్ని అవలంబించాడు. తన్వర్ సురక్షితంగా ఆడటం ప్రారంభించినప్పటికీ, పట్టికలను తారుమారు చేయడానికి ప్రయత్నించ లేదు, మూడవ రౌండ్‌లో చైనీయులు అడ్డుకున్నాయి. అయితే పట్టు సాధించి స్వర్ణాన్ని సాధించాడు. అలాగే ఐదుగురు భారత మహిళా బాక్సర్లు కూడా కాంస్య పతకాలతో స్వదేశానికి తిరిగి రానున్నారు. తమన్నా (51 కిలోలు), ప్రియా (57 కిలోలు), సంజు (60 కిలోలు), సనేహ (70 కిలోలు) మరియు లాల్ఫక్మావి రాల్టే బలమైన ప్రదర్శనతో పోడియంపై నిలిచారు. ఇక సెమీఫైనల్ బౌట్‌లో గెలిచినప్పటికీ, ఉజ్బెకిస్తాన్‌కోచ్‌ను బాధపెట్టేలా వ్యవహరించిన భారతబాక్సర్ అన్షుల్ గిల్‌ను అనర్హుడిగా ప్రకటించారు.

## భారత్ మహిళా హాకీ జట్టు ఓటమి

**న్యూఢిల్లీ:** ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌లో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు ఆతిధ్య అర్జెంటీనా చేతిలో 2-4 తేడాతో పరాజయం చెందింది. కనికా సివాచ్ ఈ మ్యాచ్‌లో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. 11వ నిముషం, 45వ నిముషంలో భారత్ తరపున రెండు సార్లు గోల్స్ చేసింది. ఆట వేగంగా ప్రారంభమైన మొదటి క్వార్టర్‌లోనే 4 గోల్స్ నమోదయ్యాయి. సోల్ గిగ్నెట్ గుణజు 5వ నిముషంలో గోల్ చేసి స్కోరింగ్‌ను ప్రారంభించడంతో అర్జెంటీనా అద్భుతమైన ఆరంభాన్ని పొందింది. కొన్ని నిముషాల తర్వాత సోల్ ఓల్లాలా డి లాబ్రా 7వ నిముషంలో ఒక గోల్ చేసి ఆధిక్యాన్ని రెట్టింపు చేసి ఆతిధ్య జట్టును పూర్తిగా నియంత్రణలోకి తీసుకొచ్చింది. 11వ నిముషంలో కనికా ద్వారా భారతదేశం ఒక గోల్‌ను వెనక్కి తీసుకుంది. అయితే అర్జెంటీనా త్వరిత గతిన స్పందించి మిలాగ్రోస్ డెల్ వల్లే అలస్ట్రా 13వ నిముషంలో 2 గోల్స్ పరిపుష్టిని పునరుద్ధరించింది. దీంతో ప్రశాంతంగా ముగిసిన రెండవ క్వార్టర్ తర్వాత అరెజంటీనా 37వ నిముషంలో మాక్సిమా డు పోర్టల్ ద్వారా 4వ గోల్ చేసింది. 45వ నిముషంలో కనికా తన రెండవ గోల్ చేసి భారత్‌కు ఆశను కల్పించింది. కానీ అర్జెంటీనా చివరి క్వార్టర్‌ను విజయవంతంగా పూర్తి చేసి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

## వాణిజ్యం

## ఇప్పటికీ ప్రజల వద్దనే
# రూ.2వేల నోట్లు: ఆర్‌బిఐ



**ముంబై, జూన్ 2:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి పసంహరించుకుంటు న్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని ఆర్‌బిఐ ప్రకటనలో తెలిపింది.ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది.ఆర్‌బిఐ జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ.2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. రూ.6,181 కోట్ల విలువైన ఈ రూ.2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## 353 బ్యాంకులపై ఆర్‌బిఐ పెనాల్టీ

**ముంబై, జూన్ 2:** నిబంధనలు ఉల్లంఘించిన బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటోంది. భారీ జరిమానాలు విధిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 353 బ్యాంకులు, ఇతర నియంత్రిత సంస్థలపై రూ.54.78కోట్ల పెనాల్టీ విధించినట్లు ఆర్‌బిఐ తాజాగా విడుదల చేసిన తన వార్షిక నివేదికలో తెలిపింది. సైబర్‌సెక్యూరిటీ, ఎక్స్‌పోజర్ నిబంధనలు, ఆదాయ గుర్తింపు, ఆస్తుల వర్గీ కరణ, కెవైసి మార్గదర్శకాలు, మోసాల వర్గీకరణ, రిపోర్టింగ్ విషయాల్లో నిబంధనలు పాటించనిబ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు, సహకార బ్యాంకులపై ఆర్‌బిఐ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకుంది. సెంట్రల్ డిపాజిటరీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆన్ లార్జ్ క్రెడిట్స్‌కు డేటాను సమర్పించడం, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకుఇన్ఫర్మేషన్ తెలియచేయడం వంటి అంశాల్లోనూ అలసత్వం ప్రదర్శించాయి.


## భారత్‌లో తయారీకి టెస్లా విముఖం

**వాషింగ్టన్, జూన్ 2:** విద్యుత్తు వాహనాల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో కార్ల తయారీకి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి వ్యాఖ్యానించారు. కానీ, దేశీయంగా షోరూమ్‌లు ఏర్పాటు చేసే ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించారు. భారత్‌లో విద్యుత్తు కార్ల తయారీని ప్రోత్స హిస్తూ కేంద్ర తీసుకొచ్చిన పథకానికి అవసరమైన మార్గదర్శకాలను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలియజేస్తూ ఈవిషయాన్ని చెప్పారు. టెస్లా కేవలం షోరూమ్‌లు ఏర్పాటుకు మాత్రమే ఆసక్తిగా ఉంది. భారత్‌లో తయారీకి ఇష్టపడటంలేదు. తయారీ దిశగా ఆ సంస్థ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆసక్తి వెల్లడికాలేదు. భారత్ విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సా హక స్కీమ్‌లోని భాగస్వాముల సమావేశంలో టెస్లా ప్రతినిధులు తొలి రౌండ్‌కు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగి రెండు, మూడో రౌండ్ చర్చల్లో ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొనలేదు అని కుమారస్వామి పేర్కొన్నారు. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ లో మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉండగా, కంపెనీ పనులతో ఆయన పర్యటన రద్దైంది. దీనిలో భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుపై అమెరికా అధ్యక్షుడు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలోని ప్రతి దేశం మమ్మల్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలతో మా నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయిం చడం అసాధ్యంగా మారు తోంది. ఇక భారత ప్రధాని మోడీతో భేటీని నాడు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. విద్యుత్ కార్లపై అధిక సుంకాల విష యాన్ని మోడీతో ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేలా నిర్ణ యించినట్లు వెల్లడించారు. ఇక ఐఫోన్ల తయారీ సంస్థ ఆపిల్ కూడా భారత్‌లో కార్యకలా పాలు విస్తరించడానికి ట్రంప్ ఇష్టపడలేదు. భారత్‌లోతయారైన ఫోన్లు అమెరికా విక్రయిం చాలంటే 25శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందే అని ఆపిల్‌కు తేల్చి చెప్పారు.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు అస్థిరతల మధ్య కదలాడి స్వల్ప నష్టాలతో ముగిసాయి. ఉదయం భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొంత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 77.26 పాయింట్లు నష్టపోయి 81,373 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.10 పాయింట్లు నష్టపోయి 24,716.60 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు ప్రధానంగా లాభాలను ఆర్జించగా, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి. ప్రభుత్వ బ్యాంకులు, రియాల్టీ రంగాల సూచీలు లాభపడగా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటి, మెటల్ సూచీలు మాత్రం 0.5శాతం క్షీణించాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.